నవతెలంగాణ

మెదక్

1

ఆదివారం | 18 ఆగస్టు 2024 | www.navatelangana.com

కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-గుమ్మడిదల

కుమండల కేంద్రంలోని రైతు వేదికలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మండల తాజా మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. అన్నారం 15, బొంతపల్లి 22, దోమడుగు 4, గుమ్మ డిదల 23, కానుకుంట 15, కొత్తపల్లి 3, మంబాపూర్ 2, నల్లవల్లి 6 మొత్తం 96 మందికి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో తహ సిల్దార్ గంగాభవాని, మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నరసింహరావు, నాయకులు మద్ది ప్రతాప రెడ్డి, మండలి తులసీదాస్, ఎం నరేందర్ రెడ్డి, కుమార్ గౌడ్, సురభి నాగేందర్ గౌడ్, సురభి కుమార్ గౌడ్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

'లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ' ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-సంగారెడ్డి

నేటి యువతే రేపటి భారతదేశ రథ సారథులు అని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ.. తమ పాఠశాలకు అందిస్తున్న సహకారాన్ని మరువలేమన్నారు. భారత స్వాతంత్ర దినోత్సవం, ఎంపవర్ నిర్మాన్ యూత్ ఎంపవర్మెంట్ వారోత్సవాలను పురస్కరించుకొని సంగారెడ్డి లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు లయన్స్ క్లబ్ ఆప్ సంగారెడ్డి ఆదర్శ సర్టిఫికెట్స్, మెమంటో లను జోన్ చైర్మన్ లయన్ మంగళపర్తి వెంకటేశం అంద జేశారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు సూర్య నారాయణ శర్మ, నస్రీన్ ఫాతిమా,మల్లేశం,రాజ్ కుమార్, వినయకుమారి, ఉదయశ్రీ, స్వర్ణ,సత్యారావు, సుజాత,కిషన్ పవార్, కళ్యాణి,గుర్మిత్ కౌర్, సీఆర్పీ దత్తు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్లపై దాడులు జరగకుండా కఠిన చట్టాలు తేవాలి

ఐఎంఏ అధ్యక్షులు భాస్కర్ రావు



నవ తెలంగాణ-సిద్దిపేట

దేశవ్యాప్తంగా డాక్టర్లపై దాడులు జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలని ఐఎంఏ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ భాస్కర్ రావు అన్నారు. కోల్‌కత్తాలో జరిగిన ఘటనను నిరసిస్తూ జాతీయ ఐఎంఏ పిలుపుమేరకు సిద్దిపేట పట్టణంలో ప్రవేట్ ఆసుపత్రులు శనివారం సేవలను నిలిపి వేశారు. అనంతరం జూనియర్ డాక్టర్లతో కలిసి ఐఎంఏ వైద్యులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు చంద్రారెడ్డి, శ్రీనివాస్, సురేంద్ర, భాస్కర్ రావు, సతీష్, కృష్ణమూర్తి, స్వామి, భాస్కర్, మురళీకృష్ణ, రవికాంత్, చందర్, అరవిందు, బాల సునీల్, నరేంద్ర కుమార్‌లు మాట్లాడుతూ డాక్టర్లపై దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాణాలు రక్షించే వైద్యుల ప్రాణాలు తీయడం ఎంతవరకు న్యాయమన్నారు. ప్రభుత్వం, ప్రజలు వైద్యుల గురించి ఆలోచించాలన్నారు. వైద్యులపై దాడులు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, జూనియర్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

దాడుల సంస్కృతి మంచిపద్ధతి కాదు


- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ హితవు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోకి అర్ధరాత్రి కాంగ్రెస్ నాయకులు వెళ్లి దాడులు చేయడం మంచి పద్ధతి కాదని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఈ చర్యను సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ ఖండిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ శాంతియుతంగా ఉన్న సిద్దిపేట పట్టణంలో ఫ్లెక్సీలు, ప్రభుత్వ కార్యక్రమాల పేరుతో ప్రజాస్వామ్య పద్ధతుల్లో కాకుండా గొడవల ద్వారా అశాంతి కలిగించే ప్రయత్నం జరుగుతుందని ఇది సరైనది కాదని సీపీఐ(ఎం) ఇలాంటి చర్యలను ఖండిస్తుందని అన్నారు. సిద్దిపేట అభివృద్ధికి ఎవ్వరు అధికారంలో ఉన్నా కృషి చేయాలని సీపీఐ(ఎం) కోరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్లబండి శశిధర్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నక్కల యాదవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, జలిగాపు శిరీష, నాయకులు కొడం సంజీవ్ కుమార్, భత్తుల అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ పట్టణంలో ప్రభుత్వ ప్రైవేటు డాక్టర్ల నిరసన



నవ తెలంగాణ- గజ్వేల్

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు శనివారం గజ్వేల్‌లో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు, ఉద్యోగులందరూ, ఆస్పత్రుల సిబ్బందితో కలిసి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నుంచి ఇందిర పార్క్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సాయికిరణ్ డాక్టర్లు మాట్లాడుతూ కోల్ కత్తా ఘటన జరిగి వారం రోజులు గడుస్తున్నా నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అమానుషమని, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన వ్యక్తులను వేరే దేశాలలో చట్టాలు కఠినంగా ఉండి నిందితులను 24 గంటలు గడువక ముందే శిక్షిస్తున్నారని, అదేవిధంగా భారతదేశంలో కూడా అమలు చేయాలని వారు కోరారు. వైద్య వృత్తిలో ఉండి సమాజ సేవ కోసం పరితపించే తమ దేశంలో రక్షణ కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కఠినమైన చట్టాలను తీసుకువచ్చి, నిందితులను వెంటనే శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. డాక్టర్ రాము, డాక్టర్ శ్రీధర్, మహిపాల్, రాజేష్, మల్లయ్య నాగ మున్నయ్య, డాక్టర్ జ్యోతి, సుజాత, నవ్య, ఐఎంఏ డాక్టర్లు , నర్సింగ్ సూపరింటెండెంట్, నర్సింగ్ ఆఫీసర్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కోల్‌కత్తా ఘటనపై విద్యార్థుల ర్యాలీ



కోల్‌కత్తాలో మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా గజ్వేల్ పట్టణంలో ప్రగతి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక కళాశాల నుంచి ఇంద్ర పార్కు మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు నినాదాలు చేశారు. మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రం మాట్లాడుతూ మహిళలపై అమానుషం అగైత్యాలు పాల్పడుతున్న వ్యక్తులను వేరే దేశాలలో 24 గంటలు గడవక ముందే శిక్షిస్తున్నారన్నారు. ఇక్కడ మాత్రం అమలు కావడం లేదని ఆయన పేర్కొన్నారు.

కలకత్తా ఘటనకు నిరసనగా ఫార్మసీ విద్యార్థుల ర్యాలీ

నవ తెలంగాణ-కొండపాక

కలకత్తా సంఘటనకు నిరసనగా కొండపాక మండలం ఫార్మసీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి టోల్ ప్లాజా వరకు ర్యాలీ నిర్వహించి కళాశాల వరకు వెళ్లారు. ఈ సందర్భంగా సంఘటనను వారు తీవ్రంగా ఖండించారు. నిందితులకు ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొంచెం రవి, కొమ్ము భానుచందర్, త్రినేష్ యాదవ్, కొండపాక మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మెరుగు ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మునిపల్లి

కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండలంలోని అల్లాపూర్ గ్రామంలో శనివారం జరిగింది. ఏఎస్ఐ యేసయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన అర్జున్ లక్ష్మణ్(32) కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. శనివారం రోజున విపరీతమైన కడుపునొప్పి రావడంతో బాధ భరించలేక ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

కేజీబీవీలో విద్యార్థులకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్‌లో నలుగురు విద్యార్థులు దగ్గుతో బాధపడుతుండడంతో.. ముందు జాగ్రత్తగా విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు చేసినట్లు డాక్టర్ అమృత్‌రాజ్ తెలిపారు. కాగా ఆ నలుగురు విద్యార్థులను జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు.

లోతట్టు జలమయం





- రెండు రోజులుగా వర్షాలు
- చౌటకూర్‌లో 105.9 మిల్లీ మీటర్లు
- మూడు జిల్లాల్లోనూ కురుస్తున్న వర్షం
- కాలనీలు జలమయం...రోడ్లు బురద మయం
- వీధుల్లో పేరుకుపోతున్న చెత్త, చెదారం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయి. కాలనీలు జలమయంగా రోడ్లు బురదమయంగా వీధులు చెత్తమయంగా మారుతున్నాయి. చౌటకూర్‌లో అత్యధికంగా 105.9 మిల్లీ మీటర్ల వర్షాపాతం నమోదైంది. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లోనూ వర్షం కురుస్తుంది. శుక్ర, శనివారం సైతం వర్షం కురియడంతో ఎక్కడ చూసినా నిల్చిపోయిన నీటి కుంటలే కనిపిస్తున్నాయి. అక్కడక్కడ లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేయడంతో కొన్ని చోట్ల పత్తి, వరి, ఇతర పంటలు నీటి మునుగుతున్న పరిస్థితి ఉంది. పట్టణాలు, పల్లెలో సైతం తడిసిన చెత్త పేరుకుపోతుంది. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

రెండు రోజులుగా భారీ వర్షం

శుక్ర, శనివారం రెండు రోజులుగా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోని పలు మండలాల్లో వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం సంగారెడ్డి జిల్లాలోని అత్యధిక మండలాల్లో భారీ వర్షం కురిసింది. మెదక్ జిల్లాలో నర్సాపూర్‌లో 11.2, కౌడిపల్లిలో 7.6, హవేళీఘన్‌పూర్‌లో 7.4, శివంపేటలో 7.6, నిజాంపేటలో 7.0, మెదక్‌లో 7.2, రామాయంపేటలో 7.0, కొల్చారంలో 6.0, పాపన్నపేటలో 6.5, రేగోడులో 6.4, మనోహరబాద్‌లో 6.0 మిల్లీ మీటర్ల వర్షాపాతం నమోదైంది. సంగారెడ్డి జిల్లాలో చౌటకూర్ మండలంలో 105.9 మిల్లీ మీటర్ల వర్షాపాతం నమోదైంది. గుమ్మడిదలలో 67.5, అమీన్‌పూర్, ఆర్సీ పురంలో 59.5, కొండాపూర్‌లో 52, ఆందోల్‌లో 44.3, జిన్నారంలో 36.0, మొగుడంపల్లిలో 25.5, సిర్గాపూర్, న్యాల్‌కల్‌లో 19.5, ఝరాసంగంలో 17 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. మెదక్ జిల్లాలో 15 మండలాల్లో సాధారణ వర్షాపాతం నమోదవ్వగా ఒక మండలంలో అధిక, 5 మండలాల్లో లోటు వర్షాపాతం నమోదైంది. సంగారెడ్డి జిల్లాలో ఒక మండలంలో అత్యధిక, 3 మండలాల్లో అధికంగా 17 మండలాల్లో సాధారణ, 7 మండలాల్లో లోటు వర్షాపాతం నమోదైంది.

లోతట్టు ప్రాంతాలు జలమయం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షంతో వరద నీరు చేరి లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయి. ముఖ్యంగా పట్టణాల్లో వివిధ కాలనీల్లో నీరు చేరి చెర్వుల్ని తలపిస్తున్నాయి. ముఖ్యంగా వర్షపు వరద నీరు వెళ్లిపోయే మార్గాల్లేకుండా రోడ్లు, భవనాలు నిర్మాణం చేసిన ప్రాంతాల్లో కాలనీలన్నీ వరద నీరు చేరాయి. అమీన్‌పూర్ ప్రాంతంలోని బీరంగూడ భ్రమరాంబికా నగర్‌లో భారీ వర్షం కురియడంతో వరద నీరు చేరింది. కాలనీ రోడ్లన్నీ నీటి కుంటగా మారిపోయాయి. దీంతో స్థానిక ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లింగంపల్లి, బీహెచ్ఈఎల్, పటాన్‌చెరు, సంగారెడ్డి ప్రాంతాల్లోని పలు కాలనీలు, వీధుల్లోనూ నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మెదక్, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట మున్సిపాలిటీల్లోని కాలనీల్లో కూడా వరద నీరు చేసింది. సిద్దిపేట జిల్లాలోనల పలు పట్టణాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. కాలనీల్లో వేసిన రోడ్ల నిర్మాణం సరిగా లేకపోవడం వల్ల వర్షపు నీరు డ్రైయినేజీల్లోకి వెళ్లకపోయే సరికి కాలనీ రోడ్లన్నీ జలమయంగా మారాయి. కాలనీలకు వెళ్లే రోడ్ల వెంట కూడా నీరు నిల్చింది. గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లన్నీ వర్షపు నీటితో బురద మయంగా మారాయి. జులైలో వారం పాటు కురిసిన వర్షం వల్ల రోడ్లన్నీ బురదమయంగా మారాయి. చాలా చోట్ల మరమ్మతులు చేపట్టాలని స్థానికులు వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఆగస్టు మొదటి వారంలో భారీగా ఎండలు కాయడంతో మట్టి రోడ్లు కాస్త గట్టిపట్టాయి. మళ్లీ వర్షాలు కురుస్తుండడంతో బురదగా మారాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పేరుకుపోతున్న చెత్తచెదారం

వర్షాలు పడుతుండడంతో పట్టణాల్లో చెత్తచెదారం తడిసిపోయినందున తొలగించడం ఇబ్బందిగా మారింది. దీంతో పట్టణాల్లోని వీధుల్లో చెత్త పోగై పేరుకుపోతుంది. చెత్త తడవడంతో దుర్వాసన వస్తుంది. అలాగే ఈగలు, దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఇప్పటికే మూడు జిల్లాల్లోనూ సీజనల్ వ్యాధులు ప్రబలి వేలాది మంది ఆసుపత్రుల పాలయ్యారు. సంగారెడ్డి జిల్లాలోనే 134 మంది వరకు డెంగి భారిన పడ్డారు. మెదక్, సిద్దిపేట జిల్లాల్లోనూ డెంగీ ప్రబలింది. మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో జనం ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలతో చెత్త తడుస్తున్నందున మళ్లీ వైరల్ ఫీవర్స్ ప్రబలే అవకాశాలున్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. మున్సిపాలిటీలు, గ్రామాల్లో చెత్తను ఎప్పటికప్పుడు తొ లగించేందుకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా క్రిమి సంహారక మందుల్ని డ్రైయినీ, చెత్తకుప్పల్లో స్ప్రే చేయాలని కోరుతున్నారు.

విద్యార్థులు బలమైన విద్యార్థి ఉద్యమాలను నిర్మించాలి

- ఇప్టు జాతీయ ఉపాధ్యక్షులు పి.ప్రసాద్



నవ తెలంగాణ-సిద్దిపేట

దేశంలో విద్యార్థులు బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించాలని ఇప్టు(భారత కార్మిక సంఘాల సమాఖ్య) జాతీయ ఉపాధ్యక్షులు పి.ప్రసాద్ అన్నారు. పీ.డీ.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు సిద్దిపేట బాబు జగ్జీవన్ రాం భవన్‌లో రెండో రోజు కొనసాగుతున్నాయి. ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అనేక దేశాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకపోతున్నాయన్నారు. దీనికి సామ్రాజ్యవాద, పెట్టుబడిదారీ విధానాలే కారణమన్నారు. ఇటీవలే బంగ్లాదేశ్, శ్రీలంక దేశాలు ఇలానే సంక్షోభంలో కూరుకు పోయాయన్నారు. దీనికి ఆ దేశాల్లో పెరుగుతున్న నిరుద్యోగం, అసమానతలు కూడా మరొక కారణమని ఆరోపించారు. దీని ప్రభావం మన దేశంలో కూడా ఉన్నదన్నారు. అందుకే విద్యార్థులు ఈ సంక్షోభాన్ని ప్రజా ఉద్యమాల వైపు మళ్లించి అంతిమంగా విప్లవోద్యమం వైపు విద్యార్థులను మరల్చాలని పిలుపునిచ్చారు. దేశంలో వర్గ పోరాటాల వైపు విద్యార్థులను మళ్ళించేలా విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.మహేష్, ఎస్.వి. శ్రీకాంత్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూషణం, భాస్కర్, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గౌతమ్ కుమార్, రాజేశ్వర్, శ్రీకాంత్, శ్యాం, కిరణ్, చరణ్, తిరుపతి, శ్రీను, కార్తీక్, రాణా ప్రతాప్, ఉదయ్, వివిధ జిల్లాల విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్డీవో సమావేశాన్ని బహిష్కరించిన రైతులు

ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్‌ను మార్చాలి

భూములు ఇచ్చేది లేదు.. ఆర్డీవో ఆఫీసు వద్ద

బాధిత రైతుల ధర్నా



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి ఆర్డీఓ శనివారం రోజున ఏర్పాటు చేసిన ట్రిపుల్ ఆర్ సమావేశాన్ని కొండాపూర్ మండలంలోని గిర్మాపూర్, సదాశివపేట మండలంలోని పెద్దపూర్ గ్రామ రైతులు బహిష్కరించారు. ఆర్ఆర్ఆర్ రోడ్డు నిర్మాణ పనులకు తమ భూములు ఇవ్వకూడదని ఏకగ్రీవంగా తీర్మానం చేస్తామన్నారు. ఇప్పటికే నేషనల్ హైవే, పెద్దపూర్ ఫిల్టర్బెడ్, మంజీరపైపులైన్, చెరువులు, కాల్వల నిర్మాణం వంటి వాటికి భూములు పోవడంతో.. రైతులు కూలీలుగా మారుతు న్నాంన్నారు. ప్రస్తుతం రెండు పంటలు పండే భూములను కూడా లాగేసుకుంటే.. తమ జీవనాదారం లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఊరికి ఉత్తరాన మంజీర డ్యాం, ఫిల్టర్బెడ్లు, దక్షిణాన మల్కాపూర్ పెద్ద ఇరిగే షన్ చెరువులు ఉన్నాయని.. ఆటన్నింటి మధ్య నుండి రింగ్ రోడ్డు వేయడం రైతుల నోట్లో మట్టికొట్టడమే అవుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్‌ను మార్చాలని కోరారు. ఇప్పటికే సంగారెడ్డి పక్కన ఉన్న నాందేడ్-అకోలా రోడ్డు శివంపేట నుంచి కంది ఐఐటి వరకు నేషనల్ హైవే రోడ్డు ఉందని.. దీనిని శంకర్పల్లికి జతచేయడం వలన చింతల్పల్లి, తాళ్ళపల్లి, కల్బగూర్, కులబూర్, ఇరిపల్లి, గిర్మాపూర్, పెద్దపూర్ భూ సేకరణ మిగిలిపోతుందన్నారు. ప్రభుత్వానికి బడ్జెట్ కూడా మిగులుతుందన్నారు. తమ రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని రైతులకు న్యాయం చేయాలని కోరారు. కాగా రైతులకు మద్దతు రైతు సంఘాల నాయకులు గొల్ల పల్లి జయరాజు, పృథ్వీరాజు, రాఘవేందర్ రెడ్డి, టీజేఎస్ తుల్జారెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిర్మాపూర్ మాజీ సర్పంచ్ మల్లేశం పెద్దాపూర్ మాజీ సర్పంచ్ మల్లేశం గ్రామ రైతులు పాల్గొన్నారు.

సిద్దిపేట ప్రతిష్టను దిగజారుస్తున్న కాంగ్రెస్

- ఇన్నేళ్ళ సిద్దిపేట చరిత్రలో నిన్నటి సంఘటనలాంటివి ఏనాడైనా జరిగిందా
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట ప్రప్రతిష్టను కాంగ్రెస్ దిగజారుస్తుందని, ఇన్నేళ్ల సిద్దిపేట చరిత్రలో నిన్నటి సంఘటనలాంటివి ఏనాడైనా జరిగిందా అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఎన్జీఓ భవనంలో ఉద్యోగ విరమణ పొందిన జీవిత సభ్యులకు, పదో తరగతిలో టాపర్ విద్యార్థులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఫారుక్ హుస్సేన్‌లతో కలిసి హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధికి మారుపేరని, పదేళ్ల బి ఆర్ఎస్ ప్రభుత్వంలో కీర్తి ప్రతిష్టలను పెంచానన్నారు. నిన్న మొన్న వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా దిగజారుస్తుందో తెలుస్తోందన్నారు. కరోనా సమయంలో సిద్దిపేట ప్రజలను కుటుంబ సభ్యుల్లా కాపాడుకున్నామని, సిద్దిపేటలో ఏనాడు ఆరాచకాలకు పాల్పడలేదన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ కొత్తవి ఇచ్చినవి లేదు.. కానీ వచ్చిన వాటిని రద్దు చేస్తున్నారని మండిపడ్డారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దిపేటకు వచ్చిన అభివృద్ధి పనులను కొడంగల్‌కి తీసుకెళుతుందని ఆరోపించారు. ఈ రోజు కొత్త ప్రభుత్వం అరాచక శక్తులుగా వ్యవహరిస్తున్నాయని, ఇలాంటి వాటిని తాను ఎన్నడూ ప్రోత్సహించలేదని, ఇకపై ప్రోత్సహించననన్నారు. కాంగ్రెస్ అరాచక శక్తులను మేధావులు, విజ్ఞులు ఆలోచించాలని కోరారు. తనకు ఊపిరి ఉన్నంత వరకు ఇక్కడి ప్రజలకు సేవ చేస్తానన్నారు. సిద్దిపేట ఎన్జీఓ భవన్ రాష్ట్ర స్థాయిలోనే ఆదర్శంగా నిలుస్తోందని, ఏ సంస్థ, సంఘానికి అయినా సామాజిక సేవ కార్యక్రమాల తోనే గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, సంఘం సభ్యులు అంజయ్య, విక్రం రెడ్డి, కల్లేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యురాలి హత్యకు నిరసనగా మెడికల్ షాపుల మూసివేత



నవతెలంగాణ-చేర్యాల

కోల్‌కత్తాలో వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్యను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం చేర్యాల పట్టణంలో ఉన్న మెడికల్ షాపులను రెండు గంటల పాటు మూసివేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్, సిద్దిపేట జిల్లామెడికల్ షాపుల అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఆకుల లక్ష్మణ్, చేర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, సీనియర్ నాయకులు పుర్మ ఆగం రెడ్డి, ఆడెపు చంద్రయ్య,నాయకులు ముస్త్యాల యాదగిరి, తుమ్మలపల్లి సంజీవులు, దాసరి శ్రీకాంత్, ముస్త్యాల నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమదోపిడీని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

సంఘటిత శక్తితో కనీస వేతనాల కోసం

పోరాడాలని కార్మికులకు పిలుపు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పరిశ్రమల యజమాన్యాలు కాంట్రాక్ట్ కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తున్నా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మండి పడ్డారు. పటాన్‌చెరు పారిశ్రామికవాడలో గల శాండ్విక్ పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదల కోసం కృషి చేసిన చుక్క రాములును శనివారం కార్మికులందరి సమక్షంలో అభినందించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిస్సిగ్గుగా తాము పెట్టుబడిదారుల పక్షమని ప్రకటనలు చేస్తూ కనీస వేతనాలు మాత్రం పెంచడం లేదని విమర్శించారు. కోర్టు జోక్యం చేసుకోవడంతో తప్పని పరిస్థితుల్లో కనీస వేతనాన్ని ఒక్క రూపాయి కూడా పెంచకుండా గతంలో ఉన్న వేతనాలతోనే రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ కొత్త జీవోలు విడుదల చేయడం దారుణమన్నారు. ఇది యజమానులను యథేచ్ఛగా శ్రమ దోపిడీ చేసుకోసు కోవడానికి ద్వారాలు తెరవడమేనన్నారు. ఈ చర్యతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెట్టుబడిదారుల పక్షమని తేలిపోయిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాంట్రాక్టు కార్మికులకు సంఘటిత పోరాటాలు తప్ప వేరే మార్గం లేదన్నారు. కాంట్రాక్టు కార్మికుల హక్కులకోసం నికరంగా పోరాడుతున్న ఏకైక సంఘం సీఐటీయూ అన్నారు. శాండ్విక్‌లో యాజమాన్యం ఇటీవల పెరిగిన డీఏ అమలు చేయకుండా చుట్టు పక్కల ఉన్న ఇతర పరిశ్రమల్లో వేతనాలు తక్కువ ఉన్నాయని నిలిపివేసిందన్నారు. ఈదశలో యూనియన్ జోక్యం చేసుకోవడంతో.. యాజమాన్యంపై వత్తిడి తీసుకువచ్చి వేతనాల జీఓ పై అదనంగా రూ.200 సాధించామన్నారు. భవిష్యత్తులో కనీస వేతనాలకై సంఘటితంగా ఐక్య ఉద్యమాలు నిర్మించాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయకులు పి. పాండురంగా రెడ్డి, ఎ.వీరారావు, సదాశివరెడ్డి, నర్సింహులు, గంగాధర్, విష్ణు, కార్మికులు పాల్గొన్నారు.

లైంగికదాడి నిందితులను కఠినంగా శిక్షించాలి







నవతెలంగాణ-సంగారెడ్డి

కోల్‌కత్తాలో వైద్యురాలిపై లైంగికదాడి చేసి హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్ అసోసియేషన్, తెలంగాణ టీచింగ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి శనివారం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా. విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ టీచింగ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు డా. లావణ్య మాట్లాడుతూ.. లైంగికదాడి నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. డాక్టర్స్‌కు రక్షణ కల్పించాలని కోరారు. ఈ నిరసనలో ఐఎంఏ నాయకులు డా.సురేష్, డా. గోవింద్, డా. అశోక్,డా.షబ్బీర్, డా.శ్రీనివాస్ నాయక్, డా.పని, డా.వీణ, డా.రాము, డా.నాగలక్ష్మి, డా.అనిత, డా. సుమయ్య, డా.శివలలిత, డా.మెడికల్, కాలేజ్ స్టూడెంట్స్, నర్సింగ్ స్టాఫ్ పారా మెడికల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

నారాయణఖేడ్‌రూరల్ : కలకత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న మహిళా వైద్యురాలిపై లైంగికదాడికి పాల్పడి.. హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అశోక్, ఇసాక్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నారాయణఖేడ్ పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి.. పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద విద్యార్థి ణులతో కలిసి మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లైంగికదాడికి పాల్పడిన నిందితులను గుర్తిం చి వారికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని కోరారు. మహిళలపై జరుగు తున్న దాడులను అరికట్టాలన్నారు. వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమా ండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్‌నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిన్నారం : వైద్యురాలిపై జరిగిన లైంగికదాడిని నిరసిస్తూ జిన్నారం మండలం పరిధిలోని మాదారం గ్రామంలో శనివారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. స్థానిక అమర వీరుల స్తూపం వద్ద నుంచి ఈ కార్యక్రమం ప్రారంభించి గ్రామంలోని వీధుల గూండా నిర్వహించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని ప్రదర్శనలో పాల్గొన్న గ్రామ యువకులు నాయకులు నినదించారు.

చేర్యాల : కోల్‌కత్తాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. డాక్టర్‌పై అత్యాచారం, హత్యను నిరసిస్తూ మండల కేంద్రంలో శనివారం ఏఐఎస్ఎఫ్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో కలిసి గాంధీ సెంటర్ నుంచి విద్యార్థులు, ఆసుపత్రి నుంచి వైద్యులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించడంతో పాటు మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్, చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో మారుమూల పల్లెల నుంచి పట్టణ కేంద్రాల వరకు రాత్రింబవళ్లు ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న మహిళా డాక్టర్లు, సిబ్బందిపై అత్యాచారం వంటి ఘటనలు జరగడం యావత్ దేశం సిగ్గు పడాల్సిన విషయమన్నారు. దేశంలో ఎన్నో చట్టాలున్నప్పటికీ మహిళలకు మాత్రం రక్షణ కరువుతుందని, ఇప్పటికైనా దేశవ్యాప్తంగా పాలక ప్రభుత్వాలు మహిళలు, అమ్మాయిల రక్షణకై ప్రత్యేకమైన కఠిన చట్టాలు తీసుకొచ్చి మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జరిగిన ఘటనపై పూర్తి విచారణ జరిపి నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత యువతి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఆకుల శిరీష, మండల కన్వీనర్ యాసీన్ మహమ్మద్, ఆసుపత్రి సిబ్బంది రజిత, మంజుల, కైలాష్, మనోజ్, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



ఆర్యవైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణంలో డాక్టర్ రాజేష్ ఏర్పాటు చేసిన ఆర్యవైద్యశాలను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతులమీదుగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేరళ ఆయుర్వేదం అన్ని రోగాలకు సర్వరోగ నివారిణీగా పనిచేస్తుందన్నారు. ఆయుర్వేదం అన్నింటలో కేరళ ఆయుర్వేదం ద్వారా జబ్బులు తొందరగా నయమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్లు విద్యాసాగర్‌రెడ్డి, చౌదరి ప్రకాష్, ఇంద్రమోహన్ గౌడ్, ఆకుల శివ, నాయకులు సాతాని శ్రీశైలం, వీరేశం, విజయ్, కలీం, కంబాలపల్లి అంజన్న, రత్నాకర్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని సన్మానించిన ఫీల్డ్ అసిస్టెంట్లు

నవతెలంగాణ-న్యాల్‌కల్



ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పార్లమెంట్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్‌ను న్యాల్‌కల్ మండల ఫీల్డ్ అసిస్టెంట్లు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం మండలాధ్యక్షుడు జగనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యల పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఎంపీని కలిసిన వారిలో ఫీల్డ్ అసిస్టెంట్ల అధ్యక్షుడు జగనాథ్ రెడ్డి, అబ్బాస్, సంగప్ప పాటిల్, విట్టల్, సంగన్న, వైద్యనాథ్ , అప్పన్న తదితరులున్నారు.

రుణమాఫీ కానీ రైతులు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-సంగారెడ్డి

రుణమాఫీ కానీ రైతులు మండల వ్యవసాయ అధికారి వద్ద తిరిగి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ కానీ రైతులు తమ ఆధార్ కార్డు, రైతు పట్ట పాస్ బుక్, బ్యాంక్ పాస్ బుక్ తీసుకుని మండల వ్యవసాయ అధికారిని కలిసి ధరఖాస్తు చేసుకోవాలన్నారు.



ప్రభుత్వ భూముల్ని కాపాడాలని తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రభుత్వ భూములను కాపాడాలని అమీన్‌పూర్ మాజీ వార్డు సభ్యులు లింగంగౌడ్, పటోళ్ల భాస్కర్ రెడ్డి తహసీల్దార్ రాధకు శనివారం వినతిపత్రం అందజేశారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబరు 783, 767 నంబర్లలోని ప్రభుత్వ భూమిలో సర్వే చేసి హద్దులను నిర్ధారించాలని కోరారు. బీరంగూడలో శంభునిగుడి స్థలం సర్వే నంబరు 783లో 20 గుంటలు, 767లోని 3 గుంటల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని తెలిపారు. దీనిపై తహసీల్దార్ రాధ స్పందిస్తూ.. ప్రభుత్వ భూములను కాపాడుతామని హామీనిచ్చారు. ఆక్రమణలకు పాల్పడిన వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని తెలిపారు. ప్రభుత్వ భూములపై విచారణ చేయిస్తామని పేర్కొన్నారు.

రుణమాఫీలో గందరగోళం

నవతెలంగాణ-మనూర్

రెండు లక్షల లోపు ప్రతీ ఒక్కరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి.. సగం మంది రైతులకు మాఫీ చేయలేదని పలువురు స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం కూడా రుణమాఫీ చేస్తామని చెప్పి కొంతమందికే మాఫీ చెసిందని.. ఈ ప్రభుత్వం కూడా మాఫీ అయినా వారికీ మాఫీ చేసిందితప్పా మిగిలిన వారికి చేయలేదని ఆరోపించారు. మాఫీ చేస్తామని చెప్పడంతోనే రైతులు రుణాలు తీసుకున్నారని.. ఇప్పుడు ఆ లోన్ డబ్బులు ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. ఎన్నికల ముందు చెప్పిన మాటలకు.. ఇప్పుడు అమలు చేస్తున్న తీరు భిన్నంగా ఉన్నదని మండిపడ్డారు. గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం రైతులకు చాలా అన్యాయం చేసిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. రెండు లక్షల లోపు రుణం ఉన్నవారికి వెంటనే పూర్తి స్థాయిలో మాఫీ చేయాలని కోరారు.

మండల వ్యవసాయ అధికారి బదిలీ



నవతెలంగాణ-న్యాల్కల్

మండల వ్యవసాయ అధికారి లావణ్య జహీరాబాద్ మండలానికి బదిలీ అయ్యారు. 12 ఏండ్లుగా ఆమె న్యాల్కల్ మండలంలో ఎంతో సేవ చేశారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి.. సాగుపై సలహాలు, సూచనలు అందజేసి మంచి పేరు తెచ్చుకున్నారు. కాగా ఆమె స్థానంలో రాయికోడ్ మండల ఏవో అవినాష్ శర్మ న్యాల్కల్‌లో బాధ్యతలు స్వీకరించారు. అలాగే మండంలోని ముంగి, చాల్కి, హుస్సేన్ నగర్ క్లస్టర్ల ముగ్గురు ఏఈవోలు బదిలీ అయ్యారు.



ప్రతీ మూడో శనివారం విద్యార్థులతో సమావేశం

నవతెలంగాణ-న్యాల్‌కల్

విద్యార్థుల్లో క్రమశిక్షణ, విద్యాబోధన పెంచుటకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రతీనెలా మూడో శనివారం విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తున్నామని మండల విద్యాధికారి మారుతీ రాథోడ్ తెలిపారు. హద్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం మారుతి రాథోడ్ విద్యార్థుల తల్లిదండ్రులతో శనివారం సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ప్రగతి, హాజర్‌శాతం పెంచుట, మధ్యాహ్న భోజనం, విద్యార్థుల సంఖ్య పెంచడం లాంటి అంశాలపై చర్చించారు.



అన్నా చెల్లెల బంధానికి ప్రతీక రక్షాబంధన్

నవతెలంగాణ-జహీరాబాద్

అన్నా చెల్లెళ్ల బంధానికి ప్రతీక రక్షాబంధన్ అని ఆర్‌ఎల్‌ఆర్ ప్రిన్సిపల్ కవితా రెడ్డి అన్నారు. స్థానిక పాఠశాలలో శనివారం ఏర్పాటుచేసిన రక్షాబంధన్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. విద్యార్థులు సోదర భావంతో మెలిగేందుకు ఒకరికి ఒకరు రక్షాబంధన్ కట్టుకోవడం ఎంతో మంచి పరిణామమన్నారు. ప్రతీ పండగలను తమ పాఠశాలలో సాంప్రదాయ పద్ధకంగా నిర్వహించుకోవడం ఆనవాయితీ వస్తున్నదని.. అందులో భాగంగా రక్షాబంధన్‌ను కూడా ప్రతీయేడు ఆనందంగా జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకొని పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



సదాశివపేట బంద్ విజయవంతం

నవతెలంగాణ-సదాశివపేట

బంగ్లాదేశ్‌లో కొంతకాలంగా జరుగుతున్న మరణ హోమాన్ని ఖండిస్తూ.. బంగ్లాదేశ్ హిందూ మహిళలని కాపాడాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం సదాశివపేట పట్టణ బంద్ నిర్వహించి నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు అతీతంగా బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్, నాయకులతో పాటు మైనార్టీ కౌన్సిలర్లు కూడా పాల్గొని బంగ్లాదేశ్‌లోని హిందువులకు మద్దతుగా నినాదాలు చేసి బంగ్లాదేశ్ హిందువులను కాపాడాలని పిలుపునిచ్చారు. మతపరమైన దాడులు ఆ దేశానికి మంచిది కాదని.. ఇలాంటి దాడులు ఆపకపోతే కేంద్ర ప్రభుత్వం బంగ్లాదేశ్‌పై ఐక్యరాజ్యసమితిలో మరియు ఇతర దేశాలతో సంప్రదించి.. దాడులను ఆపేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా ఈ ర్యాలీ సదాశివపేట పట్టణంలోని బసవేశ్వర మందిరం నుండి శ్రీ రామ కళామందిరం మీదుగా గాంధీ చౌక్ నుండి సదాశివపేట బస్టాండ్ వరకు చేరుకుంది. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై కూడా నిరసన చేపట్టారు.

ప్రాణాలు రక్షించే వైద్యులకు రక్షణ కల్పించాలి

- కోల్‌కత్తా ఘటనను నిరసిస్తూ డాక్టర్లు, వైద్య విద్యార్థులు, సిబ్బంది ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

నవతెలంగాణ-జహీరాబాద్

కోల్‌కత్తాలో పీజీ వైద్యురాలిపై జరిగిన లైంగికదాడికి నిరసనగా జహీరాబాద్‌లో ఐఎంఏ వైద్యులు, ప్రయివేటు నర్సింగ్ హోమ్ నిర్వాహకులు, ప్రభుత్వ, ప్రయివేటు వైద్యులు, వివిధ కళాశాలల విద్యార్థులు శనివారం రోజున స్థానిక భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. పట్టణంలోని లైఫ్ స్టైల్ కాంప్లెక్స్ నుంచి అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీ నిర్వహించి సిఐ శివలింగానికి మెమోరాండాన్ని అందజేశారు. అనంతరం జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ అస్పత్రి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని లైఫ్ స్టైల్ కాంప్లెక్స్ నుంచి భవానీ మందిర్ చౌరస్తా మీదుగా పోలీస్ స్టేషన్ వరకు ప్రదర్శన కొనసాగింది. వైద్య సేవలు అందించి ప్రాణం పోసే వైద్యుల ప్రాణాలకు భద్రత లేకుండా పోతోందని వైద్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు నిలబెట్టే వైద్యులకు భద్రత కల్పించాలని కోరారు. లైంగికదాడి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ సభ్యులు డాక్టర్ శివ బాబు, డాక్టర్ విజయలక్ష్మి ,డాక్టర్ నవల కిషోర్, డాక్టర్ శంకర్లాల్ జోహార్, డాక్టర్ సీతారామరాజు, డాక్టర్ అలీమ్ దంపతులు, డాక్టర్ మానస, డాక్టర్ నవాజ్, మహమ్మద్ ఆయాజ్, డాక్టర్ నాగరాజ్ పటేల్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రాజ్ కుమార్, ప్రగతి నర్సింగ్ హోమ్, ప్రభుత్వ వైద్యశాల నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







వివిధ నర్సింగ్ హోమ్‌ల వద్ద నిరసన..

జహీరాబాద్ పట్టణంలోని ప్రగతి నర్సింగ్ హోమ్, మాధవ నర్సింగ్ హోమ్, సన్ రోహి వైద్యశాల, నీలిమ హాస్పిటల్, ప్రభుత్వ వైద్యశాల, శ్రీ సాయి వైద్యశాల, ఎస్ 3 వైద్యశాల, మదర్ అండ్ చైల్డ్ నర్సింగ్ హోమ్, డాక్టర్ శేషు వైద్యశాలల వద్ద సేవలను స్తంభింప చేసి నల్ల బ్యాడ్జీలతో నర్సింగ్ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. వైద్య విద్యార్థినిపై లైంగికదాడి అఘాయిత్యానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

జోగిపేట : జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సులు, మెడికల్ సిబ్బంది ఉదయం పూట ఓ.పి, సాధారణ ఆపరేషన్ సేవలు నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్య సిబ్బందికి తగిన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ నితిన్, బంధవి, దివ్య జ్యోతి, నాగలక్ష్మి, నర్సింగ్ సూపరింటెండెంట్ స్వరూప, విజయ కుమారి, ఫార్మసిస్ట్ నాగరాజు, వేదాంత్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : న్యాల్‌కల్ ప్రభుత్వ ఆసుపత్రిలో బాధిత విద్యార్థి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మౌనం పాటించారు.



అధికారులు అందుబాటులో ఉండాలి

నవతెలంగాణ-జహీరాబాద్

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటిం చిందని.. కాబట్టి నియోజకవర్గంలోని అధికారులందరూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే మాణిక్ రావు సూచిం చారు. పట్టణంలోని ఇంద్రప్రస్థ కాలనీవాసులు ఎదుర్కుంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. వెంటనే స్పందించిన సంబంధిత మున్సిపల్ అధికారులను పిలిపించి ప్రజలకు అందుబా టులో ఉండాలని సూచించారు. కాలనీవాసులు ఎదుర్కుంటున్న సమస్యలను స్వయంగా అధికారులకు వివరించారు. తక్షణమే సమస్యల పరిష్కారం కొరకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ పెంటా రెడ్డి ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-జిన్నారం



పేదల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ కృషి చేస్తున్నదని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలోని రైతు వేదిక వద్ద శనివారం నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై.. లబ్ధిదారులకు ఒక కోటి 15 లక్షల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన ప్రతిపక్షాలు నేడు ప్రతీ అంశాన్ని రాజకీయం చేయడం వారి అవివేకానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రణాళిక యుక్తంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో జిన్నారం తహసీల్దార్ బిక్షపతి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మాజీ ఎంపీపీ దమ్మ గౌని రవీందర్ గౌడ్, బొల్లారం మున్సి పల్ చైర్మెన్ కొలను రోజా బాల్‌రెడ్డి, జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రుద్రారం పీఏసీఎస్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-పటాన్‌చెరు



రైతు ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తున్నదని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలంలోని రుద్రారం గ్రామంలో రూ.60 లక్షల నిధులతో నిర్మించ తలపెట్టిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం మరియు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా రైతులందరికీ రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. త్వరలోనే రైతు భరోసా నిధులు సైతం విడుదల కాబోతున్నాయన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని రైతు సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. నూతన గోదాములను నిర్మించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ పాండు, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ప్రసాద్ రెడ్డి, రాజు, నరసింహారెడ్డి, వెంకన్న, యాదయ్య, సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట్ మండలంలోని దామరచెర్వు గ్రామానికి చెందిన పోగుల బాలయ్య నూతన గృహప్రవేశ, వారి కుమారుడు సరేష్ ప్రతాన కార్యక్రమ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి తన కూతురు శ్రేయరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సాయిరెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మాజీ ఉపసర్పంచ్ సంగయ్య,సంతోష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నిజాంపేట్ మండలం మునిగేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నాన్యనాయక్ తండాకు చెందిన ఫకీర్యా నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్‌రెడ్డి తన కూతురు శ్రేయ రెడ్డితో కలిసి శనివారం మృతుని ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ సాయిరెడ్డి, సర్పంచుల మాజీ ఫోరం మండల అధ్యక్షులు జగదీశ్వర్ చారి, తాజా మాజీ సర్పంచ్ నవాబ్ పటేల్, పుట్టి కాశీనాథం, మన్నే లింగం తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన చెక్కులను మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి.. ఖానాపూర్(కె) లోని తన నివాస గృహంలో లబ్దిదారులకు శనివారం అందజేశారు. మండలంలోని ఖానాపూర్(కె) గ్రామానికి చెందిన రామయ్యకు రూ.43,500, అదే గ్రామానికి చెందిన వరుణ కుమార్‌కు రూ.9000, అదే మండలంలోని మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన బుజ్జవ్వకు రూ.36,000, సిర్గాపూర్ మండలంలోని బొక్కస్‌గావ్ గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డికి రూ.54,000 విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను భూపాల్‌రెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తన నియోజక వర్గంలో వేల సంఖ్యలో కుటుంబాలకు సీఎం సహాయ నిధి చెక్కులను స్వయంగా ఇంటింటికి తిరుగుతూ అందజేసినట్టు తెలిపారు. ప్రస్తుతం వేల సంఖ్యలో పెండింగ్లో ఉన్న సీఎంఆర్ అప్లికేషన్లను వెంటనే మంజూరు చేసి ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద కుటుంబాలకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు రామ్‌సింగ్, మాజీ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, తాజా మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, తాజా మాజీ జిల్లా కో-ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దిలీప్‌కుమార్, తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, పండరి, కిష్టాగౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు జులై నెల వేతనం వెంటనే చెల్లించాలి

- రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతూ కొత్త జీవోను జారీ చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు



నవతెలంగాణ-సంగారెడ్డి

అంగన్వాడీ టీచర్స్, ఆయాలు జులై నెల వేతనం రాక ఇబ్బందులు పడుతున్నారని.. వారికి వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శశికళ, మంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. మహిళలకు సంబంధించిన పండగలు వరలక్ష్మీ వ్రతం అయిపోయిందని, రాఖీ పౌర్ణమి కూడా వస్తున్నదని.. అలాంటి ముఖ్యమైన మహిళల పండుగ సందర్భంగా కూడా సకాలంలో వేతనాలు రాకపోవడం వల్ల అనేకమంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. గౌరవ వేతనంతో ప్రభుత్వ సర్వేలు, సమాచారం సేకరించడం, అంగన్వాడి సెంటర్ నడపడం చేస్తున్నప్పటికీ.. వేతనాలు చెల్లించడంలో జాప్యమెందుకు జరుగుతున్నదని ప్రశ్నించారు. వెంటనే జులై నెల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్ హెల్పర్స్‌కు నష్టం కలిగించే జీవో నెంబర్ 10 రద్దు చేయాలన్నారు. గత 24 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వమిచ్చిన హామీల ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్‌కు రూ.2 లక్షలు, హెల్పరకు 1 లక్ష పెంచు తున్నట్టు సంబంధిత మంత్రివర్యులు, డైరెక్టర్ ప్రకటించినా.. నేటికీ జీవో రాలేదని వెంటనే జీవోను విడుదల చేయాలన్నారు.

క్యాంప్ కార్యాలయంపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్



సిద్దిపేటలోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు క్యాంప్ ఆఫీస్ పై శుక్రవారం అర్ధరాత్రి దాడి చేసి.. బీభత్సం సృష్టించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని బీఆర్‌ఎస్ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, పదమూడు పథకాల పైన దృష్టి పెట్టి సంక్షేమాన్ని అందించాల్సింది పోయి.. ప్రతిపక్ష పార్టీల పైన బురదజల్లే మాటలు.. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయడం మానుకోవాలని హితవు పలికారు. గత పదేండ్లలో లేని హింస నేడు ఎందుకు జరుగుతున్నదని ప్రశ్నించారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు, రైతులు తగిన బుద్ధి చెప్తారన్నారు. రైతు రుణమాఫీ విఫలమైన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల దృష్టి మరల్చేందుకు క్యాంప్ ఆఫీసులపై కాంగ్రెస్ నాయకులతో దాడి చేయిస్తున్నదని ఆరోపించారు. తెలంగాణలో ఉన్న ప్రతి రైతుకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు ఉచితంగా ఐడీ కార్డులు, బెల్టు అందజేత

నవతెలంగాణ-న్యాల్కల్



మీర్జాపూర్(బి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 6 నుండి 10వ తరగతి విద్యార్థులందరికీ పీఏసీఎస్ చైర్మెన్ ఎ.జగన్నాథ్ రెడ్డి.. స్థానికంగా పనిచేసి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల ఆర్థిక సాయంతో ఉచితంగా ఐడి కార్డులు, బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజకుమార్ మాట్లాడుతూ.. ప్రయివేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. తాము బదిలీపై ఎక్కడికి వెళ్ళినా.. ఇక్కడి విద్యార్థులను ఎప్పుడు కూడా మరువలేమన్నారు. పీఏసీఎస్ చైర్మెన్ జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఉన్న ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి ఎంతో సహకారాన్ని అందజేశారన్నారు. ఇక ముందు వచ్చిన వారు కూడా విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించాలన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారాన్ని ఎల్లవేళలా అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వీపర్లు, స్కావెంజర్లను విధుల్లోకి తీసుకోవాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్రభుత్వ పాఠశాలలో పని చేసిన స్వీపర్లను స్కావెంజర్లను తిరిగి ప్రభుత్వం తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని.. అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పచెప్పకుండా విద్యాశాఖ ఆధ్వర్యంలో కొనసాగించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోయిని ప్రసాద్ అన్నారు. సంగారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో పనిచేసిన స్వీపర్లు, స్కావెంజర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లుకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో గతంలో స్వీపర్, స్కావెంజర్‌గా పని చేసిన వారిని తొలగించకుండా రాజకీయ ఒత్తిడి లేకుండా విద్యాశాఖ ఆధ్వర్యంలో పని చేసేలా జిల్లా అధికారులు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రతినెల జీతాలను నేరుగా కార్మికులకు బ్యాంకు ఖాతాలో జమ చేయాల్సిన డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్యతో కనీస వేతనాలు కాకుండా కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని.. పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని కనీస వేతనం రూ.15 వేలఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో స్కావెంజర్లు స్వీపర్లు యాదమ్మ, లక్ష్మీ, గోపాల్, జయమ్మ, సునీత,శావమ్మ,జ్యోతి,కమల,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కార్యాలయంలో ఖాళీ కుర్చీల దర్శనం

- సమయపాలన పాటించని సిబ్బంది!

నవతెలంగాణ-వట్‌పల్లి



మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో.. ఎప్పుడు వెళ్లినా ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఐకెపి కార్యాలయంలో ఏపీఎం, నలుగురు సీసీలు, ఒక అకౌంటెంట్ మొత్తంగా 6 మంది విధులం నిర్వహిస్తున్నారు. అయితే సోమవారం నుంచి శనివారం వరకు ప్రతినిత్యం ఏపీఎం 12 గంటల నుండి రెండు గంటల మధ్యలోనే కార్యాలయానికి వస్తున్నాడని స్థానికంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక మిగతా సిబ్బంది కార్యాలయానికి వస్తున్నప్పటికీ.. సమయపాలన పాటించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. కాగా శనివారం రోజున కూడా ఇద్దరు సీసీలు మాత్రమే కార్యాలయంలో ఉండగా.. ఏపిఎం మిగతా ఇద్దరు సీసీలు ఒక అకౌంటెంట్ కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయని పలువురు చెబుతు న్నారు. ఏపీఎం మాత్రం తను విధులకు హాజరైనట్టు జిల్లా అధికారుల వాట్స్‌అప్ గ్రూపులో అటెండెన్స్ వేసుకున్నట్లు సమాచారం. సంబంధిత అధికారులు స్పందించి.. నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరారు.

తుమ్మల కుటుంబ సభ్యుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-అమీన్‌పూర్



అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ దుర్గాభవాని నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ వినాయక స్వామి, శ్రీ సుబ్ర హ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపనను ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక పూజా, హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల సునీతాపాండు రంగారెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. మున్సిపల్ పరిధిలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడంతో పాటు పురాతన ఆలయాలను జీర్ణోద్ధారరణ చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో ప్రసన్న ప్రతాప్‌రెడ్డి,సరిత సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
మెదక్
ఆదివారం | 18 ఆగస్టు 2024 | www.navatelangana.com

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-తూప్రాన్

మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ద్వారా మంజైరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బేడ బుడగ జంగాల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు చింతల దశరథ శనివారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దశరథ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదన్నారు. సామాన్య ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. తూప్రాన్‌కు చెందిన, పత్తి దుర్గమ్మకు రూ: 60 వేల చెక్కును అందజేశారు. తెలంగాణ రాష్ట్ర బెడ బుడగ జంగాల జేఏసీ వైస్ చైర్మన్, వరంగల్ 6 వార్డ్ కార్పొరేటర్ చింతల యాదగిరి చొరవతో మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల నర్సింలు, పత్తి శ్రీహరి, చింతల నర్సింలు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

నేరస్తులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



కోల్‌కత్తాలో వైద్యురాలిని అమానుషంగా లైంగికంగా దాడి చేసి హత్య చేసిన సంఘటనలో నేరస్తులను కఠినంగా శిక్షించాలని ప్రైవేట్ హాస్పిటల్ వైద్యులు డిమాండ్ చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. 24 గంటల పాటు చేపట్టనున్న ఈ నిరసన కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్ వైద్యులతో పాటు ప్రథమ చికిత్స కేంద్రాలను మూసివేసి ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యులు సంగమేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, జంగం రాఘవులు, ఫణికుమార్, గుజ్జరి అనిల్, రమేష్, రవి, ప్రకాష్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన మున్సిపల్ అధికారులు

నవతెలంగాణ-తూప్రాన్



కిష్టాపూర్ రోడ్డుకు ఇరువైపులా మున్సిపల్ అధికారులు, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, ఆధ్వర్యంలో శనివారం మొక్కలను నాటారు. తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో 4వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్‌ల ఆదేశాల మేరకు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు దుర్గయ్య మాట్లాడుతూ మానవాళి, మనుగడకు మొక్కలు ప్రధాన జీవనాధారమన్నారు. మున్సిపల్ పరిధిలో అధిక మొత్తంలో మొక్కలు నాటితే పట్టణంలో ఏర్పడే కాలుష్యాన్ని దూరం చేయటానికి దోహదపడుతుందన్నారు. మొక్కల పెంపకంతో అనేక ప్రయోజనాలున్నాయి. మొక్కలు నాటడంతో పాటు వాటి రక్షణ కొరకు ట్రీగార్డులు కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



మాజీ సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మేకల సాయిలు, జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు మహిపాల్ రెడ్డి, యామి రెడ్డి, మండల పార్టీ నాయకులు శ్రీను నాయక్, సాయా గౌడ్, కొత్తపల్లి సాయిలు, రామ చంద్రారెడ్డి, నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోపాల్ రావ్, బయన్న, యువ నాయకులు మద్దెల భాస్కర్, ప్రవీణ్ గౌడ్, సంతోష్ గౌడ్, ప్రవీణ్ కాసాపురం కిరణ్, సాయి చరణ్, మహేష్, తలారి భాలు, రవి కుమార్, రాము, భూమయ్య, మన్నె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నెట్టింట్లో చెక్కర్లు కొడుతున్న వీడియో

నవతెలంగాణ-పాపన్నపేట



పుట్టగానే తొలిసారిగా తమ కొడుకుని ఇంట్లోకి ఆహ్వానం పలికే ఒక వీడియో నెట్టింట్లోలో చెక్కర్లు కొడుతుంది. హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను, దేశభక్తిని, చిన్నప్పటి నుంచి పాటించేలా చిత్రీకరించిన వీడియో అందరిని ఆకర్షిస్తుంది. అవ్యన్ రాజ్ యూట్యూబ్ ఛానల్ నుంచి సనాతన ఎంట్రీతో వచ్చిన ఈ వీడియో వైరల్‌గా మారింది. ఈ కాలంలో పాశ్చాత్య సంస్కృతికి ప్రాధాన్యతను ఇచ్చే వీడియోలే ఎక్కువగా వస్తున్న తరుణంలో ఇలాంటి వీడియో రావడం అద్భుతమని నేటిజెన్లు కామెంట్ చేస్తున్నారు.

నేడు పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు

గౌడ సంఘం నాయకులు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని గౌడ సంఘం నాయకులు మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, గౌడ సంఘం నాయకులు ఆంజనేయులు గౌడ్, మల్లేష్ గౌడ్, రమేష్ గౌడ్‌లు తెలిపారు. నర్సాపూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహించే ఈ ఉత్సవాలకు నర్సాపూర్ నియోజకవర్గంలోని గౌడ కులస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, నాగేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గణేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

మరణించిన సఫాయి కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చేగుంట



మండల కేంద్రంలో నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటానని అయిత పరంజ్యోతి అన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం గ్రామపంచాయతీ సఫాయి కార్మికులుగా పనిచేసిన ఎర్ర పెద్ద లచ్చవ్వ, ఎర్ర దుర్గయ్యలు మరణించారు.ఈ విషయం తెలుసుకొని శనివారం అయిత పరంజ్యోతి వారి కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ఒక్కొక్క కుటుంబానికి రూ.3 వేలు, క్వింటాల్ బియ్యం అందజేశారు. ఈ సోమ సత్యనారాయణ, కట్ట శ్రీనివాస్, శంకర్, సాదు, ఎర్ర యాదగిరి, జనరల్ సింగ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడొద్దు

మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్ టౌన్



రుణమాఫీ జరగని రైతులు అధర్యపడవద్దని మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి సూచించారు. ఆయన శనివారం పార్టీ ఆఫీసులోని రుణమాఫీ హెల్ప్ లైన్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా రుణమాఫీ రైతుల లిస్టులను పరిశీలించి జరిగిన తప్పులను వారికి విన్నవించారు. వెంటనే వారి కూడా లిస్టులో వచ్చే విధంగా చూడాలని హెల్ప్ లైన్ సెంటర్‌కు కోరారు. నేటి వరకు ఒక లక్ష, 20వేల దరఖాస్తులు హెల్ప్ లైన్ ద్వారా పరిశీలిస్తున్నారని తెలిపారు. అతని వెంట రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ తెలంగాణ ఫైనాన్స్ కమీషన్ తదితరులు ఉన్నారు.

ఉరి వేసుకుని యువకుడి మృతి

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రానికి చెందిన కొమ్మాట భాను ప్రసాద్ (26) శుక్రవారం మధ్యాహ్నం చింత చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని తల్లి శ్యామల తెలిపిన వివరాల ప్రకారం ఏడాది క్రితం గతంలో నిజాంపేట్ గ్రామానికి చెందిన అమ్మాయిని ప్రేమించాడని, అమ్మాయి తల్లిదండ్రులు పెళ్లికి నిరాకరించి మిరుదొడ్డి గ్రామానికి చెందిన మరో అమ్మాయితో భానుప్రసాద్ వివాహనం జరిపించారు. భాను ప్రసాద్ గతంలో ప్రేమించిన అమ్మాయి తనను కూడా పెళ్లి చేసుకోవాలని భాను ప్రసాద్‌ని ఒత్తిడి చేసి వేధించడంతో, భాను ప్రసాద్ వ్యవసాయ పొలం వద్ద గల బావి దగ్గర ఉన్న చింత చెట్టుకి ఉరి వేసుకొని చనిపోయినడని తెలిపారు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై.శ్రీనివాస్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

రేషన్ కోసం తిప్పలు



- నూతన పంచాయతీలో కానరాని రేషన్ దుకాణాలు.
- దూర ప్రాంతాల నుంచి తెచ్చుకునేందుకు లబికదదానేల ఇబ్బందులు
- రేషన్ దుకాణాలు షాపులను ఏర్పాటు చేయాలని వేడుకోలు.
- స్పందించని అధికారులు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

ఎన్ని ప్రభుత్వాలు మారుతున్నా గ్రామీణ ప్రాంతాలలో సౌకర్యాలు మాత్రం మెరుగుపడటం లేదు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతినెలా ఉచితంగా ఇస్తున్న రేషన్ బియ్యం తీసుకెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆయా గ్రామాల్లో రేషన్ దుకాణాలు లేకపోవడంతో దాదాపు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న రేషన్ దుకాణాల నుంచి బియ్యం తమ ఇళ్లకు తీసుకెళ్ళేందుకు రవాణా ఖర్చులే రూ100 వరకు అవుతున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు.

మూడు కిలోమీటర్ల నుంచి తీసుకెళ్తున్న లబ్ధిదారు

గ్రామీణ ప్రాంతమైన బూరుపల్లి గ్రామపంచాయతీ నుంచి జమున నాయక్ తండ గ్రామపంచాయతీ మూడు కిలోమీటర్లు ఉంటుంది. ధర్మ నాయక్ తండా ఇస్ర తండా చంద్య తండా రాసింగ్గ్ తండా గిరిజనులు ప్రతినెల బూరుగుపల్లి గ్రామానికి వచ్చి రేషన్ సరుకులు తీసుకెళు న్నారు. నూతనంగా ఏర్పాటైన జమున నాయక్ తండా గ్రామపంచాయతీలో రేషన్ దుకాణం లేకపోవడంతో వీరంతా మూడు కిలోమీటర్ల దూరంలోఉన్న బూరుపల్లి గ్రామపంచాయతీ నుంచి రేషన్ సరుకులు తెచ్చుకుంటున్నారు. దీంతో రాను పోను ఖర్చులతో పాటు బియ్యం ఇంటికి తీసుకెళ్లేందుకు ప్రతి నెల ఒకరికి వంద రూపాయల ఖర్చు చేస్తున్నారు. అదేవిధంగా మండల పరిధిలోని శివయ్యపల్లి గ్రామపంచాయతీలో గల దానంపల్లి నూతన గ్రామపంచాయతీ ఏర్పడడంతో రేషన్ దుకాణం ఏర్పాటు చేయకపోవడంతో రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లి రేషన్ సరుకులు తీసుకొస్తున్నారు. జూకల్ గ్రామపంచాయతీ పరిధిలో గల సంగారెడ్డిపేట గ్రామంలో కూడా రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలి. ఇసుకటాల తండాలో కూడా రేషన్ దుకాణం లేక గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి నెల రవాణా ఖర్చులకే రూ.50 నుంచి రూ.100 వరకు ఖర్చు చేస్తున్నారు.

కొంత బియ్యం అమ్మి ఆటో ఛార్జీలు చెల్లించి..

గ్రామీణ ప్రాంతాలలో వర్షాధార పంటలపైనే ప్రజలు ఆధారపడి జీవనం సాగిస్తారు. పేద ప్రజలు కావడంతో ప్రతినెల బియ్యం తరలించేందుకు ఆటో చార్జీలు కూడా చెల్లించలేని దుస్థితిలో ఉన్నారు. దీంతో ఒక్కో సమయంలో రేషన్ బియ్యం కిరాణం దుకాణంలో విక్రయించి ఆటో చార్జీలు చెల్లిస్తున్నారు.

పట్టించుకోని పాలకులు. అధికారులు.

తమ గ్రామంలో రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. సమస్య తీవ్రంగా ఉన్న గ్రామాలలో రేషన్ దుకాణాలు ఏర్పాటు చేస్తే బాధలు తప్పుతాయని ప్రజలు పేర్కొంటున్నారు.

ప్రతి నెల రూ.100 ఖర్చు అవుతుంది.

పాతలోతు విట్టల్ నాయక్. జమున నాయక్ తండా.



ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న బియ్యం ఇంటికి తెచ్చుకునేందుకు ప్రతినెల రూ.100 లు ఆటో చార్జి ఖర్చు అవుతుంది. తమ తండాలో రేషన్ దుకాణం లేకపోవడంతో బియ్యం తెచ్చుకునేందుకు అవస్థలు పడుతున్నాం అధికారులు దృష్టి సారించి తమ తాండలో లేదా పంచాయతీ కార్యాలయంలో తాండకు వచ్చేటట్లు చేయాలి.

చాలా కష్టమవుతుంది

జాముస నాయక్ తండా మాజీ సర్పంచ్.



ప్రతినెల మరో గ్రామానికి వెళ్లి బియ్యం తెచ్చుకోవాలంటే చాలా కష్టమవుతుంది. రేషన్ బియ్యం సరఫరా చేసే సమయంలో కొన్నిసార్లు పనులు ఉండటంతో వెళ్లడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వర్షాకాలం అయితే సరైన రహదారి లేక అవస్థలు పడుతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన రేషన్ దుకాణం మంజూరు చేయాలి.

సమస్య పరిష్కరిస్తాం

గ్రేసు బాయ్ తహసీల్దార్ పెద్ద శంకరంపేట్



మండలంలోని మారుమూల ప్రాంతాలలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాలను నుంచి వచ్చిన వినతుల మేరకు ఉన్నతాధికారులకు ప్రతి పాదనలు పంపాం. ఇంకోసారి నివేదిక పరిశీలించి సమస్య అధికంగా ఉన్న గ్రామాల్లో రేషన్ దుకాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

ఓటర్ల జాబితా సవరణను పక్కాగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ జాబితా సవరణపై దిశానిర్దేశం చేయగా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ముఖ్య అధికారులు పాల్గొన్నారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాహుల్ రాజ్ హేతుబద్ధంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చేపట్టేందుకు సిద్ధంకావాలని అధికారులను ఆదేశించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్-2025)లో భాగంగా బూత్ స్థాయి అధికారుల (బీఎల్వో) ద్వారా ఇంటింటా జాబితాల పరిశీలన చేపట్టాలన్నారు. ఏటా జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబరు 1, తేదీల్లో కొత్త ఓటర్ల నమోదు చేపడుతున్నట్లు వివరించారు. యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆర్డిఓలను ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులకు శిక్షణను అందించి ఇంటింటి సర్వే చేపట్టాలని సూచించారు. మార్గదర్శకాలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్ఎస్ఆర్-2025లో భాగంగా కొత్త ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, చిరునామాల మార్పు, చేర్పుల్లో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో తప్పనిసరిగా సమావేశం ఏర్పాటుచేయాలని వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, మెదక్ ఆర్డీఓ రమాదేవి, మెదక్ తహసీల్దార్ శ్రీనివాస్, శివంపేట తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు

పోడు భూముల అర్హతలను ప్రజా ప్రతినిధులతో చర్చించి గుర్తించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



పోడు భూముల అర్హతలను ప్రజా ప్రతినిధులతో చర్చించి గుర్తించి, పోడు రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా, వారి ఉపాధికి భంగం కలగకుండా అటవీశాఖ మార్గదర్శకాలను అనుసరిస్తూ పోడు భూముల రక్షణకు కృషి చేయాలని అటవీ, పర్యావరణ, గ్రామీణాభివృద్ధి శాఖాల మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్కలు అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి జిల్లాల కలెక్టర్లు అటవీశాఖ అధికారులు, ఏజెన్సీ ప్రాంత ప్రజా ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న రైతు కుటుంబాలు సున్నితమైన పరిస్థితుల్లో అటవీశాఖ అధికారులకు ఎలాంటి హానీ తలపెట్టవద్దని, క్రమశిక్షణా చర్యలకు గురికావద్దని మంత్రి సురేఖ సూచించారు. పోడు భూములను సాగుచేసుకుంటున్న రైతుల హక్కులను కాపాడడంలోనూ, అటవీశాఖ భూములను కాపాడే విధులను నిర్వర్తిస్తున్న అటవీ అధికారులకు రక్షణ కల్పించడంలోనూ ప్రభుత్వం ఎంతో సమన్వయంతో ముందుకు సాగుతున్నదని మంత్రులు అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ఏళ్ళుగా పోడు భూములను సాగుచేసుకుంటున్న రైతు కుటుంబాల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, వ్యవసాయం పేరుతో మార్గదర్శకాలకు, చట్టాలకు విరుద్ధంగా కొత్తగా పోడు భూములను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధులతో చర్చించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పోడు భూముల పరిష్కారానికి కృషి చేస్తామని, ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, డీఎఫ్ఓ జోజి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ చారిత్రాత్మకం

- కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు యాదవ రెడ్డి

నవతెలంగాణ-కొల్చారం



ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడతల్లో రెండు లక్షల వరకు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేయడం చారిత్రాత్మకమని పైతర గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పైతర గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మూడవ విడత రైతుల రుణమాఫీపై రైతులు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి రైతులు ఒకరికోకరు స్వీట్లు తినిపించుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాదవ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మరెళ్లి అనిల్‌లు మాట్లాడారు. ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ప్రకటించడంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. దేశం గర్వించే విధంగా రైతుల ముఖాల్లో సంతోషాన్ని నింపడం సీఎం తోనే సాధ్యమైందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శేఖర్, కార్తీక్, భూమయ్య, శివయ్య అమృతి, దుర్గయ్య, సంగయ్య, శ్యామయ్య, సురేందర్, మల్లేశం, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



మండల పరిధిలోని ఆయా గ్రామాలకు సంబంధించిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను శనివారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అందజేశారు. మండల పరిధిలోని కమలాపూర్ గ్రామానికి చెందిన కలాలి నాగమణికి రూ.60 వేలు, కమలాపూర్ తండాకు చెందిన రూపుల నాయక్ రూ.42 వేలు, లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన గంగారాములకు రూ.20 వేలు, మహేందర్ కు రూ.60 వేల విలువ చేసే చెక్కులను ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రేయ రెడ్డి మాజీ ఎంపీపీ జగన్ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శ

పెద్ద శంకరంపేట్. గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నీల కంటి విలాస్ నీల కంటి సుశీల కుటుంబ సభ్యులను శనివారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, జంగం రాఘవులు, నీల కంటి విట్టల్, తదితరులు ఉన్నారు.

డిగ్రీ కళాశాలలో పీజీ ర్యాంకర్‌లకు సన్మానం

నవతెలంగాణ-మెదక్ టౌన్



ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇటీవల విడుదల చేసిన పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఐసెట్ ఫలితాలలో మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన, విద్యార్థులు ఉన్నత ర్యాంకులు సాధించారు. ఉన్నత ర్యాంకులు సాధించిన వారిని వైస్ ప్రిన్సిపల్ సింహారెడ్డి, అధ్యాపక బృందం సన్మానించారు. ఎంఎస్సీ ఫిజిక్స్ విభాగంలో కళాశాలకు చెందిన వైష్ణవి 22వ ర్యాంకు, బయోటెక్నాలజీలో పానుగంటి హర్షిత 25వ ర్యాంకు, పడిగె వైజయంతి ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో 26వ ర్యాంకు, ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్‌లో 55వ ర్యాంకు సాధించి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు పొందిన విద్యార్థులను అధ్యాపకులు ప్రశంసించారు. ఇంతే కాకుండా 100కు పైన ర్యాంకులు సాధించిన సుమారు 50 మంది విద్యార్థులు ఎంబీఏ, ఇంగ్లీషు, మ్యాథ్స్, బోటనీ, జువాలజీ మైక్రోబయాలజీ, స్టాటిస్టిక్స్, ఎం. కామ్, హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్, మైక్రో బయాలజీ వంటి కోర్సులలో, వివిధ విశ్వవిద్యాలయాలలో పీజీలో సీట్లు పొందనున్నట్టు ఇన్చార్జి ప్రిన్సిపల్ సింహారెడ్డి తెలిపారు. కళాశాల విద్యార్థులు పీజీ మొదలైన పోటీ పరీక్షలలో ఉన్నత స్థాయి ర్యాంకులు సాధించడం పట్ల అధ్యాపకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. విజేతలు కళాశాలకు గర్వకారణమే కాకుండా మిగతా విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచినందుకు అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించింది. వైష్ణవి, హర్షిత, వైజయంతి, శ్రీధర్ మాట్లాడుతూ తమకు ఇంత మంచి ర్యాంకులు రావడానికి అధ్యాపకుల బోధనలు, లైబ్రరీలో ఉన్న వసతులను ఐసీటీ టూల్స్ వినియోగించుకోవడం ప్రధాన కారణమన్నారు. ఇందుకు సహకరించి, మార్గనిర్దేశం చేసిన అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ క్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ తిరుమలరెడ్డి, ప్రవీణ్ కుమార్, నరేందర్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ చంద్రశేఖర్, సుధారాణి, పశుపతి శర్మ, హరిత, శ్రీనివాస్, నిదర్శిని, బి చంద్రశేఖర్, నరేష్ పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్భంగా స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణీ



నవతెలంగాణ-సంగారెడ్డి

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సంయుక్త కార్యదర్శి వీఎస్ డాక్టర్ పుల్లూరి ప్రకాష్ పుట్టినరోజును పురస్కరించుకుని కులబ్‌గూర్‌లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులందరికీ స్కూల్ బాగ్స్, నోట్ బుక్స్, పెన్సిల్స్ కిట్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుల్లూరి ప్రకాష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు తన పుట్టినరోజు సందర్భంగా చేస్తున్న ఈ సాయం చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ప్రతీ సంవత్సరం లాగే ఈయేడు కూడా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జ్యోతిర్మయి, వాసవి క్లబ్స్ నాయకులు ఇరుకుల్ల ప్రదీప్ కుమార్, నామా భాస్కర్, కొంపల్లి విద్యాసాగర్, బీపేట వెంకటేశం, నామా పద్మ ఎల్‌బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి, స్కూల్ హెడ్ మాస్టర్ నారాయణ, శ్రీనివాస్, అరుణ, సీఆర్పీ, హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్థాయిని మరిచి మాట్లాడడం ముఖ్యమంత్రికి తగదు

- మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్
- మున్సిపాలిటీ చైర్మన్ అశోక్ గౌడ్

నవతెలంగాణ-నర్సాపూర్



స్థాయిని మరచి మాట్లాడడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగదని, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ చంద్ర గౌడ్, మున్సిపల్ చైర్మెన్ అశోక్ గౌడ్‌లు అన్నారు. శనివారం నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ మంత్రి హరీష్ రావు క్యాంప్ కార్యాలయంపై అర్ధరాత్రి సమయంలో జై కాంగ్రెస్ అంటూ దాడి చేయడం, కాంగ్రెస్ నాయకులకు తగదన్నారు. ఇలా దాడులు చేయాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క కాంగ్రెస్ నాయకులు కూడా మిగిలే వారు కాదన్నారు. రుణమాఫీ పేరిట రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. ఏ ఒక్క గ్రామంలో కూడా ఇప్పటి వరకు 100 శాతం రైతు రుణమాఫీ పూర్తి కాలేదని మండపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై, రైతులు మండిపడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హరీష్ రావును రాజీనామా చేయాలని అనడం సరి కాదన్నారు. ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, మాజీ జెడ్పీటీసీ బాబ్య నాయక్, నాయకులు శివకుమార్, సత్యం గౌడ్, బిక్షపతి, జితేందర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, జగపతి తదితరులు ఉన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డీఎస్పీకి వినతి

నవతెలంగాణ-పటాన్‌చెరు



మంత్రి సీతక్క, మహిళ కమిషన్ చైర్మెన్ నేరెళ్ల శారదల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కొల్కూరి నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ శనివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క, మహిళా కమిషన్ చైర్మెన్ నేరెళ్ళ శారదపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా చేసిన అనుచిత వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పనికట్టుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి మంత్రి ఆది వాసి బిడ్డ సీతక్కను ఇష్టం వచ్చినట్లు సామాజిక మాధ్యమాల ద్వారా తిడుతూ.. పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమాజంలో విద్వేషాలను సృష్టిస్తున్నారని.. దానివల్ల శాంతి భద్రతలు క్షీణించే విధంగా పన్నాగం పన్నారని మండి పడ్డారు. దీన్ని ముందుగానే పసిగట్టి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్న వారిపైన తగు చర్యలు తీసుకొని శాంతి భద్రతలకు విగాతం కలగకుండా చూడాలని డీఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మాజీ కార్యదర్శి మతిన్ మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ కే అతిక్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఫయాజ్, పట్టణ కార్యదర్శి అబ్దుల్లా, కాంగ్రెస్ నాయకులు సాయిలు ముదిరాజ్, అక్షిత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నవ్యత వెలుగుల దినపత్రిక
సిద్దిపేట
ఆదివారం | 18 ఆగస్టు 2024 | www.navatelangana.com

రోడ్డెక్కిన వైద్యులు



- ఆస్పత్రిలో ఓపీ సేవలు బంద్
- భద్రత చట్టాలు అమలు చేయాలని డిమాండ్
- ఇబ్బందిపడిన రోగులు

నవతెలంగాణ-ములుగు

కోల్ కత్తలో ట్రైని డాక్టర్ పై జరిగిన లైంగికదాడిని నిరసరిస్తూ సిద్దిపేట జిల్లా ములుగు మండలం లక్ష్మక్కపల్లి ఆర్వీఎం హాస్పిటల్లో శనివారం డాక్టర్లు, మెడికల్ విద్యార్థులు పెద్దఎత్తున నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఘటన జరిగి వారం రోజులు గడిచిన బెంగాల్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మౌనంగా ఉన్నాయన్నారు. డాక్టర్లకు భద్రత చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ తమ నిరసన కొనసాగుతుందని హెచ్చరించారు. ఆర్వీఎం హాస్పిటల్లో ఓపీ సేవలు నిలిపివేయడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. ఈ కార్యక్రమంలోని డైరెక్టర్ డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ శ్రావణ్ కుమార్, సీఈవో శ్రీనివాసరావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబుకు స్వాగతం పలికిన బండారు శ్రీకాంత్ రావు



నవతెలంగాణ -గజ్వేల్

రాష్ట్ర ఐటీ, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అమెరికా పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకుని సెక్రటేరియెట్ కు వచ్చిన సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మర్యాదపూర్వకంగా కలిసి, స్వాగతం పలికారు. అమెరికా నుంచి భారీ పెట్టుబడులు తీసుకువచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను తీసుకురావడంలో ముఖ్యమంత్రి , ఐటీ శాఖ మంత్రి విజయవంతమయ్యారన్నారు. త్వరలోనే పెట్టుబడుల ఫలాలు తెలంగాణ యువతకు దక్కుతాయని, ఉపాధి అవకాశాలు మెరుగుపడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ యువతీ, యువకుల తరపున సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, మల్లారెడ్డి, గోపాల్ రావు, భాను ప్రకాష్ రావు తదితరులున్నారు.

తెలంగాణ ఉద్యమకారుడి కుటుంబానికి జర్నలిస్టు చేయుత



నవతెలంగాణ-మిరుదొడ్డి

తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీలో సర్వస్వం కోల్పోయి అనారోగ్యంతో బాధపడుతున్న మిరుదొడ్డికి చెందిన బలిజ రమేష్ కుటుంబానికి సీనియర్ జర్నలిస్టు ర్యాకం నర్సింలు పుష్ప నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన బలిజ రమేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన వ్యక్తి రమేష్ అన్నారు. రమేష్ సేవలు తెలంగాణ రాష్ట్రానికి మరువలేనివి అని అన్నారు. దాతలు ఎవరైనా ఉంటే ఆయనకు సహాయం చేయాలని కోరారు. అనంతరం పార్టీలకతీతంగా బలిజ రమేష్ కు వ్యక్తిగతంగా అండగా ఉంటామంటూ కాంగ్రెస్ నాయకులు రూ. వెయ్యి ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ కుమార్ మహేష్, భూపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నిధులను దుర్వినియోగం చేసిన హెచ్ఎంను సస్పెండ్ చేయాలి



- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్

నవతెలంగాణ-సిద్దిపేట

హనుమాన్ నగర్ లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం విధులు నిర్వహిస్తున్న పద్మ 2018 నుంచి 2024 వరకు నిధులను దుర్వినియోగం చేసిందని, ఆమెపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ శనివారం జిల్లా కలెక్టర్, డీఈఓ, ఎంఈ ఓలకు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోలేదని అన్నారు. విద్యార్థులకు అన్యాయం చేసిన హెచ్ఎం పద్మను సస్పెండ్ చేయకుంటే అనేక పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు బత్తుల అభిషేక్, భాను, నాయకులు నవదీప్, అజయ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయడానికే పోటీలు



నవతెలంగాణ-మద్దూరు

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపన్యాస వ్యాసరచన, వక్తృత్వ పోటీలను మండలంలోని రేబర్తి ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ ఆఫీసర్ జి. వరదరాజు మాట్లాడుతూ విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధిని సాధించడానికి ఇలాంటి పోటీలు చాలా అవసరమని వారిలో పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఈ పోటీలు దోహదపడతాయని అన్నారు. ఉపన్యాస పోటీలలో కే. సాహితీ జడ్పీహెచ్ఎస్ మద్దూరు, వ్యాసరచన పోటీలలో కే. నందిని జడ్పీహెచ్ఎస్ లద్నూర్, విద్యార్థినులు ప్రథమ స్థానంలో నిలిచారని వీళ్లు జిల్లా స్థాయిలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రభాను, శిరీష, సంపత్, శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు

రంగనాయక్ సాగర్ ద్వారా నీటితో చెరువులను నింపాలి



నవతెలంగాణ-నంగునూరు

రంగనాయక్ సాగర్ ద్వారా నంగునూరు మండలలోని చెరువులను, కుంటలను, పెద్ద వాగు పైన ఉన్న చెక్ డ్యాంలను నింపాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి కోరారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో దేవాదాయ, అటవీ శాఖా మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండ సురేఖను కలిసి వినతి పత్రం ఇచ్చారు. మంత్రి సురేఖా తక్షణమే స్పందించి భారీనీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడారు. స్పందించిన మంత్రి వెంటనే నంగునూరు మండలానికి నీళ్లు వదిలి చెరువులు, కుంటలు, అక్కెనపల్లి, ఘనపూర్ పెద్ద వాగు పైన ఉన్న చెక్ డ్యాములన్నీ రంగనాయకసాగర్ ద్వారా నింపుతామని హామీ ఇచ్చారని దేవులపల్లి యాదగిరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, ప్రవీణ్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల ఒత్తిడితో పని భారం ఎక్కువై మానసిక వేదన



నవ తెలంగాణ -గజ్వేల్

శిశు సంక్షేమ శాఖ గజ్వేల్ క్లస్టర్ పరిధిలోని ములుగు మండలంలోని క్షీరసాగర్ అంగన్వాడీ టీచర్ సుధారాణి గత కొన్ని రోజుల నుంచి అధికారుల ఒత్తిడితో మానసిక వేదనకు గురవుతున్నారు. అనారోగ్యానికి కారణమైంది. గత రెండు రోజుల క్రితం తన ఆరోగ్య పరిస్థితులు బాగా లేవని శిశు సంక్షేమ శాఖ చెందిన సూపర్వైజర్కు సెలవు అడగగా ఆమె నిరాకరించడంతో విధులో పాల్గొంటూ శనివారం రోజు క్లస్టర్ పరిధిలోని అంగన్వాడీ టీచర్ల సమావేశంలో పాల్గొన్న అంగన్వాడి టీచర్ సుధారాణి స్పృహ తప్పి పడిపోయారు. దీంతో అంగన్వాడి టీచర్లు వెంటనే 108 కాల్ చేయడంతో సుధారాణి ప్రాథమిక చికిత్స కోసం గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై స్థానిక సీడీపీఓ సరితను వివరణ కోరగా అంగన్వాడీ టీచర్ సుధారాణి ఆరోగ్య పరిస్థితి బాగోలేదని గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయని తోటి అంగన్వాడీ టీచర్ల ద్వారా విచారణ చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు.ఇప్పుడు సుధారాణి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ని కలిసిన బండారు శ్రీకాంత్



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న యువజన కాంగ్రెస్ ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ని కలిసిన పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ రానున్న ఎన్నికలో వెంకట్ గెలుపు ఖాయమని కష్టపడిన కార్యకర్తను కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ నాయకులు వదులుకోరని తెలంగాణ యువత వెంకట్ గెలుపు కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఆయనతోపాటు పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ ములుగు మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, శ్రీనివాస్ గుప్తా నాయకులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ



- ఏఓ సంతోష్

నవతెలంగాణ-బెజ్జంకి

కుటుంబానికి రేషన్ కార్డ్ ప్రాతిపదికన తీసుకున్న రుణం అసలు, వడ్డీ కలిపి రూ.2 లక్షల వరకు ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిందని ఏఓ సంతోష్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆధార్ కార్డ్, పట్టా పాసుబుక్, రేషన్ కార్డు, ఇతరత్ర కారణాల వల్ల రుణమాఫీ వర్తించని రైతులకు, రూ.2 లక్షలు పైనున్న రుణాలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు చేపడుతామని ఏఓ తెలిపారు.

దూళ్మిట్ట తహసీల్దార్గా మధుసూదన్



నవతెలంగాణ-మద్దూరు

దూళ్మిట్ట తహసీల్దార్గా ఎస్ మధుసూదన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన వై.శ్యాం కలెక్టరేట్కు బదిలీపై వెళ్లారు.

స్పోర్ట్స్ విలేజ్ కల

- స్టేడియం కోసం మంజూరైన నిధులు రద్దు



నవతెలంగాణ-గజ్వేల్

అంతర్జాతీయ ప్రమాణాలతో గజ్వేల్ కేంద్రంగా క్రీడా గ్రామాన్ని నిర్మించాలని గత ప్రభుత్వం భావించినప్పటికీ తిరిగి సర్కారు రాకపోవడంతో క్రీడా గ్రామం రద్దయిందని చెప్పాలి. గజ్వేల్ స్పోర్ట్స్ విలేజ్ రద్దయ్యింది. మరో వైపు స్పోర్ట్స్ విలేజ్ లో అంతర్భాగంగా నిర్మించాలకున్నా ఫుట్బాల్ స్టేడియంకు రూ.2 కోట్ల నిధులు మంజూరుకాగా అవి కూడా రద్దయ్యాయి. అప్పటికే 20 ఎకరాల భూమిని సేకరించి సిద్ధంగా ఉంచినా ఫలితం లేకుండా పోయింది. దీంతో క్రీడాకారుల ఆశలపై నీళ్లు చల్లినట్లయ్యింది. మాజీ సీఎం కేసీఆర్ తన సొంత నియోజకవర్గం గజ్వేల్లో అన్ని రంగాలతోపాటు క్రీడారంగం అభివృద్ధి జరగాలని సంకల్పించారు. గతంలో పట్టణంలో నిర్మించిన మినీ స్టేడియం వినియోగానికి నోచలేదు. పూర్తిస్థాయి సౌకర్యాల్లేక దానిని ఆర్డీఏ కార్యాలయానికి తాత్కాలికంగా కేటాయించారు. ఈ విషయం తెలుసుకున్న కేసీఆర్ మూడేళ్ల కిందటే పట్టణంలో కార్పొరేట్ హంగులతో స్పోర్ట్స్ విలేజ్ నిర్మించాలని ఆదేశాలిచ్చారు. ఆయన ఆదేశాల మేరకు రెవెన్యూ యంత్రాంగం పట్టణంలోని షాదీఖానా సమీపంలో 560/1 సర్వే నంబర్ 20 ఎకరాల భూమిని కేటాయించి స్పోర్ట్స్ అథారిటీకి అప్పగించారు. ఈ మేరకు అధికారికంగా ఆదేశాలు కూడా వెలువడ్డాయి. ఇందులో అంతర్భాగంగా నిర్మించనున్న ఫుట్బాల్ కోర్టు కోసం ముందుగా రూ.2 కోట్లు కూడా మంజూరు చేశారు. ఇప్పటికే మంజూరైన నిధులు రద్దు అయ్యాయి. అంతర్జాతీయ క్రీడలకు ఈ ప్రాంతం వేదికగా మారి, ప్రపంచ చిత్ర పటంలో గజ్వేల్ పేరు మారుమోగే అవకాశముంటుందని భావించారు. కానీ ఈ ప్రతి పాదనలన్నీ మరుగునపడ్డాయి. ప్రస్తుతం ఫుట్బాల్ స్టేడియం కోసం వచ్చిన నిధులు కూడా రద్దయ్యాయి. స్పోర్ట్స్ విలేజ్ నిర్మాణానికి రూ.50 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ నిధులతో ఇక్కడ అన్ని రకాల క్రీడల కోర్టులను నిర్మించాలకున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో వీటిని సిద్ధం చేస్తే భవిష్యత్ లో జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఈ ప్రాంతాన్ని వేదికగా మార్చాలన్నది లక్ష్యం. ఇదే విషయాన్ని అధికారులు, నేతలు ప్రతీ సమావేశంలో ఊదరగొట్టారు. కానీ ఈ ప్రతిపాదనలకు సకాలంలో ఆమోదం లభించలేదు. ఇక నియోజకవర్గంలోని ములుగు, తూప్రాన్లలో మినీస్టేడియంల నిర్మాణా నికి రూ.5 కోట్ల చొప్పున నిధులు మంజూరు ప్రతిపాదనలున్నాయి. ఇవే కాకుండా 'రీజినల్ రింగు రోడ్డు'కు సమీపంలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి సైతం ప్రతిపాదలున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్లో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయిన దృష్ట్యా నగరానికి ప్రత్యామ్నాయంగా గజ్వేల్ను ఎంచుకున్నారు. రీజినల్ రింగు రోడ్డు పూర్తయితే దేశ, విదేశాల నుంచి క్రీడా కారులకు ట్రాఫిక్ చిక్కులు ఉండవని భావించారు.

భూములు ఇచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

మల్లన్న సాగర్ అర్ అండ్ కాలనీ వాసుల సమస్యలు, గజ్వేల్ రెండు పడక గదుల సమస్యలు, రిజనల్ రింగ్ రోడ్ భూసేకరణ గుర్చి రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సమీకృత జిల్లా కార్యలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్లో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మల్లన్న సాగర్ ఆర్ ఆండ్ ఆర్ కాలనీ వాసుల నష్టపరిహారం, ఓపేన్ ప్లాట్లు అందజేత, ఆర్ అండ్లో మౌలిక వసతులు కల్పన, గుడి, బడులకు సంబంధిత విషయాల గుర్చి విస్తృతంగా చర్చించారు. సాగర్ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన ప్రతి ఒక్కరికి దశల వారిగా న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలకి సూచించారు. ముఖ్యంగా అత్యవసరము ఉన్న వాటిపై దృష్టి పెట్టాలని అదికారులకు సూచించారు. గజ్వేల్ పట్టణంలోని నిర్మించిన రెండు పడకల ఇండ్లను అసలైన లబ్ధిదారులకు మాత్రమే అందించాలి. ఈ వారంలో ఆర్డీవో నేతృత్వంలో ప్రస్తుతం ఇండ్లలో నివసిస్తున్న వారితో సమావేశం నిర్వహించి చర్చలు జరపాలని ఆర్డీఓకు సూచించారు. జిల్లాలో రీజినల్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు భూసేకరణ భూమీ వ్యాల్యూను లెక్క కట్టడం కోసం కమిటీని వేస్తున్నట్లు తెలిపారు. ఆ కమిటీలో అదనపు కలెక్టర్ రెవెన్యూ, ఆర్డీవో, జాయింట్ రిజిస్టర్ అర్బన్లో మున్సిపల్ కమిషనర్, రూరల్లో జిల్లా పంచాయతీ అధికారి సభ్యులని తెలిపారు. ఈ సమీక్షలో సిద్దిపేట, గజ్వేల్ ఆర్డీఓలు సదానందం, బన్సీలాల్, తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు

హరీశ్‌రావు రాజీనామా యేడ బోయే..

- ఫ్లెక్సీతో ప్రారంభమైన వివాదం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల పోటాపోటీ ర్యాలీ
- హరీశ్‌రావు క్యాంప్ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించిన కాంగ్రెస్ నాయకులు
- ఫ్లెక్సీలు చించేసుకున్న ఇరువర్గాలు
- అరెస్టు.. భారీ బందోబస్తు, సిద్దిపేటలో ఉద్రిక్తత పరిస్థితి

నవతెలంగాణ- సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలో శుక్రవారం అర్ధరాత్రి హై డ్రామా చోటు చేసుకుంది. రుణ మాఫీ అయిపోయే.. నీ రాజీనామా యేడ బోయే అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఫోటో కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫోటోతో కూడిన ఫ్లెక్సీ వేసే హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదని ఫ్లెక్సీని తొలగించాలని బీఆర్ఎస్ నాయకులు రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. ఒకానొక సందర్భంలో ఫ్లెక్సీని తొలగించేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పోటా పోటీ నినాదాలు చేయడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఇరు వర్గాలను నచ్చజెప్పె ప్రయత్నం చేశారు. అయినప్పటికి గొడవ సద్దు మనగ పోవడంతో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

హరీష్ రావు క్యాంప్ కార్యాలయంలో ఫ్లెక్సీ చింపిన కాంగ్రెస్ నాయకులు



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద అర్ధరాత్రి కాంగ్రెస్ నాయకుల హల్ చల్ చేశారు. క్యాంప్ కార్యాలయంలోకి చొరబడి మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే హరీశ్ రావు ఫ్లెక్సీని చింపి వేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పట్టణంలో భారీ బందోబస్తు

కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య నెలకున్న ఫ్లెక్సీ వివాదం నేపథ్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, ప్రధాన కూడలి వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పోలీసుల సమక్షంలో ధ్వంసం

ఎమ్మెల్యే హరీష్ రావు

ఎమ్మెల్యే అధికారిక నివాసంపై అర్ధరాత్రి కాంగ్రెస్ గూండాలు దాడి చేసి తాళాలు పగలగొట్టి, ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం దారుణమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ఈ దాడిని అడ్డుకోవాల్సిన పోలీసులే దుండగులను రక్షించడం మరింత శోచనీయం అన్నారు. ఒక ఎమ్మెల్యే నివాసంపైనే ఇంత దారుణంగా దాడి జరిగిందంటే, ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. పోలీసుల సమక్షంలో ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం కాంగ్రెస్ మార్క్ పాలనకు నిదర్శనం అన్నారు. వెంటనే ఈ ఘటనపై తెలంగాణ డీజీపీ చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

గుండా రాజకీయాలు సహించేది లేదు

- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పై దాడి సిగ్గుచేటు
- పోలీసులు పరిధి దాటి పని చేయకండి
- మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ గుండా రాజకీయాలు చేస్తూ గౌరవ సభ్యుని క్యాంప్ కార్యాలయం దాడి చేయడం సిగ్గుచేటని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఉన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు క్యాంపు కార్యాలయం పై మద్యం సేవించిన కాంగ్రెస్ గుండాలు దాడి చేసి క్యాంప్ కార్యాలయం ధ్వంసం చేయడం సభ్య సమాజానికి సిగ్గుచేటు అన్నారు. దీన్ని ఎవరు ప్రోత్సహించిన సహించేది లేదని హెచ్చరించారు. అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఈ దాడులను ప్రోత్సహిస్తున్నట్లు విమర్శించారు. తెలంగాణలో దాడుల సంస్కృతిని కాంగ్రెస్ తీసుకొస్తుందని అన్నారు. 47 లక్షల మంది రైతులు ఉంటే కేవలం 22 లక్షల మందికి మాత్రమే రైతులు రుణమాఫీ జరిగిందని రూ.31 కోట్లు అవసరం ఉందని అవసరముందని శాసనసభ, శాసన మండలి లో ప్రకటించిన ప్రభుత్వం కేవలం రూ.17 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. రాజీనామాలు మాజీ మంత్రి హరీష్ రావుకు కొత్తేమి కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ గుండాల దాడుల వెనుక ఎవరు ఉన్నారో పోలీసు వర్గాలు ఆర తీసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు చట్టం ప్రకారం ముందుకు వెళ్లాలని అధికారం ఎవరి చేతిలో ఉంటే వారి చేతిలో కీలు బొమ్మలుగా కావద్దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్న ఏ వర్గానికి కూడా న్యాయం చేయలేకపోయిందని అన్నారు. కేవలం పేపర్ ప్రచారం కోసం దాడులు విమర్శలు చేయడం తప్ప ఆరు గ్యారంటీలో ఏది పూర్తిస్థాయిలో అమలైందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. చేతగాని ముఖ్యమంత్రి ఉండటం వల్లే రాష్ట్రంలో ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయం పై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. విద్యా వైద్య రంగాన్ని పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శి ంచారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, వైస్ చైర్మెన్, జకీర్, మండల పార్టీ, మాజీ జెడ్పీటీసీ మల్లేశం, అధ్యక్షులు బెండ మధు, కౌన్సిల్ సభ్యులు గోపాల్ రెడ్డి, నాయకులు నిమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోటా పోటీ నిరసనలతో ఉద్రిక్తత

- సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ దహనం
- ఎమ్మెల్యే హరీశ్ రావు క్యాంపు కార్యాలయం ఎదుట ఉద్రిక్తత
- ముట్టడికి యత్నించిన కాంగ్రెస్ నాయకులు.. పలువురు అరెస్ట్



నవతెలంగాణ - సిద్దిపేట

కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల పోటాపోటీ నిరసనలతో సిద్దిపేటలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాల్లో పాల్గొని నిరసన తెలపడంతో పోలీసులు పట్టణంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. ఉదయం నుంచి సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు చొరబడి ఫ్లెక్సీ చింపడానికి నిరసనగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు భారీ ర్యాలీతో నిరసన తెలిపారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు బీఆర్ఎస్ నాయకులు నల్ల కండువాలు ధరించి ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీని దహనం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అదే విధంగా హరీశ్ రావు రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను బీఆర్ఎస్ నాయకులు తొలగించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నించారు. కొందరు కాంగ్రెస్ నాయకులు క్యాంపు కార్యాలయంలోకి చొరబడేందుకు ప్రయత్నించడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. హరీశ్ రావు కార్యాలయం ముట్టడికి ప్రయత్నించిన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

ప్రభుత్వ ఆస్తులపై దాడి.. ప్రజలపై దాడియే

- బీఆర్ఎస్ నాయకుడు కనగండ్ల తిరుపతి
- క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ నాయకుల దాడి సిగ్గుచేటంటూ విమర్శ



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రభుత్వమంటే ప్రజలు, ప్రభుత్వ ఆస్తులపై దాడి చేయడమంటే ప్రజలపై దాడి చేయడమేనని, మాజీ మంత్రి తన్నీర్ హరీశ్ రావు క్యాంప్ ఆఫీస్ పై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ నాయకుడు కనగండ్ల తిరుపతి శనివారం విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరాచక పాలనసాగిస్తోందని ప్రజలు తగిన గుణపారం చేప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తిరుపతి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



నవతెలంగాణ-బెజ్జంకి

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడం సమంజసం కాదని, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు రావుల రాజు ప్రభుత్వాన్ని శనివారం డిమాండ్ చేశారు. రాజకీయాల్లో విమర్శలకు ప్రతి విమర్శలుండాలని, దాడులకు పాల్ప డడం ప్రజాస్వామ్య వ్యవస్థను భ్రష్టు పట్టించడమేనని పోలీస్ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుని పోలీస్ శాఖపై ప్రజలకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని రాజు విజ్ఞప్తి చేశారు.



నవతెలంగాణ-జగదేవ్‌పూర్

జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ విలేకరులతో మాట్లాడారు ఈసందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో రాత్రి సమయంలో హరీశ్ రావు క్యాంప్ ఆఫీస్ పై దాడి చేయయం హేయమైన చర్య అని అన్నారు. దాడులు చేయడం సమస్యలకు పరిస్కారం అయితే దేశంలో ఒక్కరినీ ఒక్కరు కొట్టుకోవడం మాత్రమే ఉంటుందన్నారు. రాజకీయాన్ని రౌడీ ఇజం చేయడం సరైనది కాదని తెలిపారు. రాజకీయాలు ఎవ్వరికీ శాశ్వతం కాదని గుర్తు పెట్టుకోవాలన్నారు. బీఆర్ఎస్ నాయకులను రెచ్చగొట్టే ప్రయత్నం చేయకూడదు అన్నారు. రెచ్చగొడితే పరిణామాలు వేరే విదంగా ఉంటాయని తెలిపారు.

విద్యార్థులకు చట్టాలపై గజ్వేల్ షీటీమ్ అవగాహన



నవతెలంగాణ-మర్కుక్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు పెద్దపీట వేయడం జరుగుతుందని గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు అన్నారు. శనివారం మండల పరిధిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల చేబర్తిలో విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, తదితర అంశాలపై షీటీమ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకుండ, విద్యార్థులు చదువుపై ధ్యాస పెట్టాలన్నారు. ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని,సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని,అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. షీటీమ్ యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధులు, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు, ఇవి టీజింగ్, తదితర అంశాలపై వివరించారు. సోషల్ మీడియా పరిణామాల సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుంచి ఎలా రక్షణ పొందాలి ,సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి క్షుణ్ణంగా తెలిపారు. గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుళ్ల శ్యామల, రామచంద్రారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు నర్సింహరావు, రవీందర్ రావు, రామా కాంతారావు, వెంకటయ్య, రాజయ్య, విశ్వేశర్, సీఆర్పీ అంజలి, విద్యార్థులు,తదితరులున్నారు.

పుట్టిన ఊరు, చదువు నేర్పిన గురువులను ఎప్పటికి మర్చి పోవద్దు

- జిల్లా ఖజానా అధికారి(డీటీఓ) బాలరాజు



నవతెలంగాణ-చేర్యాల

మనం ఏ స్థాయికి ఎదిగినా పుట్టిన ఊరును, చదువు నేర్పిన గురువులను ఎప్పటికి మర్చి పోవద్దని సిద్దిపేట జిల్లా ఖజానా అధికారి(డీటీఓ)బాలరాజు అన్నారు. డీటీఓ సొంత గ్రామం చేర్యాల మండలం నాగపురిని, చదువుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలికట్టె ఐలయ్య ఉపాధ్యాయ బృందం డీటీఓకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పాఠశాల విద్యార్థినిలు డీటీఓకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన ఊరును సందర్శించడం, చదివిన పాఠశాలలోని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదవాలని తెలిపారు. తాను మొదటగా సంపాదించిన ఉపాధ్యాయ వృత్తి కొంతకాలమే పనిచేసినా సంతృప్తిని ఇచ్చిందన్నారు. ప్రపంచంలో అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, చాలా గొప్పదని వృత్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, పద్మ, నిరుపమ,అందె విజయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్యారంటీలు అమలు చేయని ప్రభుత్వం



నవతెలంగాణ-బెజ్జంకి

100 రోజుల్లో ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ స్వచ్ఛందంగా ప్రభుత్వం నుంచి తప్పుకోవాలని మండల బీఆర్ఎస్ నాయకుడు జంగిటి శంకర్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలు, గ్యారంటీల అమలు చేతకాకనే బీఆర్ఎస్ పార్టీపై, మాజీ మంత్రి తన్నీర్ హరీశ్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతో oదని శంకర్ విమర్శించారు. ఇప్పటికైనా ప్రజల కిచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయాలని లేనిపక్షంలో పరిపాలన నుంచి ప్రభుత్వం తప్పుకోవా లని శంకర్ డిమాండ్ చేశారు.

నిర్భయ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- ప్రభుత్వాలకు మాజీ జెడ్పీటీసీ కనగండ్ల కవిత డిమాండ్
- జూనియర్ డాక్టర్ పై అఘాయిత్య ఘటనపై అసహనం



నవతెలంగాణ-బెజ్జంకి

మహిళలపై చోటుచేసుకుంటున్న అఘాత్యాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయని, నిర్భయ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మాజీ జెడ్పీటీసీ కనగండ్ల కవిత ప్రభుత్వాలను శనివారం డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జూనియర్ డాక్టర్ పై జరిగిన అఘాత్య ఘటనపై మాజీ జెడ్పీటీసీ ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు. జూనియర్ డాక్టర్ ఆత్మకు శాంతి చేకూరడడం, అఘాత్యానికి పాల్పడిన నిందితులకు ఉరిశిక్షను ఖారారు చేయడమేనని కనగండ్ల కవిత దేశ సర్వోన్నత న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 18 ఆగస్టు 2024 | www.navatelangana.com

ప్రభుత్వ కార్యాలయంపై దాడి చేయడం సిగ్గుచేటు

- మాజీ మంత్రి కార్యాలయంపై దాడిని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు నిరసన

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ నాయకులు, హుస్నాబాద్ మాజీ నగర పంచాయతీ చైర్మెన్ సుద్దాల చంద్రయ్య విమర్శించారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ఏనాడైనా ప్రభుత్వ కార్యాలయ పై దాడి జరిగిందా అని ప్రశ్నించారు.కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగిందన్నారు. పాలన చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి దాడులు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి, జిల్లా పంచాయతీ అధికారి, నంగునూరు మండల ప్రత్యేక అధికారి దేవకీ దేవి ఆదేశాల మేరకు పర్యావరణంపై అవగాహన కల్పించారు. ప్రకృతి సిద్ధంగా లభించినటువంటి అందమైన ఆకులు, పువ్వులతో తయారు చేసిన రాఖీలు వాడాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడుకునే దిశగా ప్రకృతిని పూజించేలా స్వచ్ఛ రాఖీలు తయారుచేసి పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరికీ రాఖీలు కట్టించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి.చంద్రకళ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మావతి, జైపాల్, ఉపాధ్యాయ బృందం, కారో బార్లు బి. అశోక్ కుమార్,వెంకట నర్సు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ముందస్తు రాఖీ వేడుకలు

త్రివేణి స్కూల్ విద్యార్థినుల సంబురం

వాటర్ బోర్డు మేనేజర్ ప్రవీణ్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు

నవతెలంగాణ-అమీన్‌పూర్



రాఖీ పౌర్ణమి నేపథ్యంలో బీరంగూడ త్రివేణి పాఠశాల విద్యార్థినులు ముందస్తుగా రాఖీ వేడుకలను నిర్వహించారు. బీరంగూడ హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ ప్రవీణ్ కుమార్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మేనేజర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి తరతరాలుగా వస్తున్న అనుబంధమన్నారు. తెలుగు సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మా కార్యాలయానికి వచ్చి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థినులకు ఆయన ప్రత్యేక శుభాకా ంక్షలు తెలిపారు. చిన్నారులు బాగా చదువుకొని ఉన్నత స్థాం యికి ఎదగాలని ఆకాంక్షిస్తూ వారికి పెన్నులను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల విద్యార్థినిలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ స్కూల్లో రక్షాబంధన్

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారంలో గల ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్లో ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థి బృందం శనివారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ మాట్లాడుతూ.. సంస్కృతీ సాంప్రదాయం ఉట్టిపడేలా రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్ర మంలో ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

నవతెలంగాణ-జిన్నారం



అనారోగ్యంతో బాధపడుతున్న జిన్నారంకు చెందిన పోతరాజు లక్ష్మణ్ కుటుంబానికి జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ జిన్నారం నాయకులు కోరటోయిన నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు శంకరయ్య, కోటేష్, జిన్నారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యనగండ్ల నరేందర్ గౌడ్ పల్నాటి భాస్కర్, తోట సంజీవ, ప్రవీణ్ బృందం సదరు ఆర్థిక సాయాన్ని లక్ష్మణ్ కుటుంబానికి అందజేశారు.

ఆసుపత్రి ఎదుట ప్లకార్డులతో వైద్యుల నిరసన

నవతెలంగాణ-తూప్రాన్



కలకత్తాలోని ఆర్జీ కార్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో మహిళా డాక్టర్ హత్యకు కారణమైన నిందితుడిని వెంటనే అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అమర్ సింగ్ డిమాండ్ చేశారు.శనివారం ప్రభుత్వ ఆస్పత్రి ముందు ప్లకార్డులు ప్రదర్శిస్తూ వైద్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అమర్ సింగ్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి, హత్య చేసిన ఘటన ఎంతో బాధాకరమన్నారు. ఆ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకపోవడం, దుండగులు రౌడీలు ఎక్కువగా పెరిగిపోయి, ప్రభుత్వ అండదండలతో మహిళలపై దాడులు చేయడం దురదృష్టకరమన్నారు. డాక్టర్ అని చూడకుండా అతి కిరాతకంగా హింసించి అత్యాచారం చేసిన నిందితుల్ని వెంటనే పట్టుకొని నడి రోడ్డు పై ఉరితీయాలని డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్లో మహిళలపై జరుగుతున్న దాడులను ఆపలేకపోతున్న చేతగాని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నిందితులను వెంటనే పట్టుకొని ఉరితీసి, బాధితురాలికి న్యాయం చేయకపోతే డాక్టర్లు ఏకమై పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సంగీత, హారతి, కుమారస్వామి, గురు ప్రసాద్, నర్సులు ఉమా కళ్యాణి, పద్మ, రాధా, ఉమారాణి, హాస్పటల్ సిబ్బంది విజయ్ కుమార్, భాను, రమేష్, ప్రవీణ్ కుమార్, గోవర్ధన్, పవన్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'చాయ్ చెస్కా' హోటల్‌పై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-చౌటకూర్



చెత్తాచెదారం వెదజల్లుతో ప్రజల ఆరోగ్యాలను పాడు చేస్తున్న చాయి చెస్కా హోటల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటకూర్ మండలంలోని సింగూరు చౌరస్తాలో ఉన్న హైదరాబాద్‌కు చెందిన చాయ్ చెస్కా హోటల్‌ను వెలువడే చెత్త, చెదారాన్ని చుట్టుపక్కల ప్రాంతాల్లో పోస్తున్నారని తెలిపారు. కుప్పలు తెప్పలుగా వ్యర్థాలను తెచ్చి పోస్తుండడం వల్ల దుర్వాసన వెదజల్లుతుందన్నారు. హోటల్ నుంచి వెలువడే వ్యర్థాలను చెత్త డంపింగ్ యార్డ్‌లో వేయాల్సి ఉన్నా సదరు హోటల్ వాళ్ల మాత్రం సమీపంలోనే పడేస్తున్నారన్నారు. దీనిని పర్యవేక్షించాల్సిన పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదన్నారు. చెత్త ఎక్కడ వేస్తారనేది యాజమాన్యం అనుమతి పొందే ముందే చెప్పాల్సి ఉన్నా చెప్పకపోయినా అనుమతి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. హోటల్‌కు వచ్చే కస్టమర్ల కోసం కనీసం మూత్రశాలలను కూడా ఏర్పాటు చేయకుండా హోటల్‌ను నడుపుతున్నారన్నారు. హోటల్ వ్యర్థాలను రోడ్ల వెంట వేయడం వల్ల ఆ ప్రాంతంలో తిరిగే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే హోటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూలు పంపిణీ

నవతెలంగాణ-మద్దూరు



మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు హైదరాబాద్ అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాగిలాపూర్ గ్రామస్థుడు తవిటి భూమయ్య, పిఎస్ రావుల సహకారంతో విద్యార్థులకు షూలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తవిటి భూమయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు గొడుగుల పంపిణీ



నవతెలంగాణ-కొండపాక : కుకునూరు పల్లి మండలం ముద్దా పూర్ కుకునూరుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం గొడుగులు పంపిణీ చేశారు. వందమంది విద్యార్థులకు గొడుగులు పంపిణీ చేసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.సత్య సాయి సేవ సమితి కుకునూరుపల్లి భజన మండలి సభ్యులు పాల్గొన్నారు

పోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-మర్కుక్ : మండల పరిధిలోని కాశిరెడ్డిపల్లి, ఎస్సీ(మాదిగ) కాలనీలో గల పోశమ్మ ఆలయ పున:నిర్మాణం కోసం దాత బీజేపీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య, అప్పాల మల్లేశం, ఆధ్వర్యంలో పురోహితులు గుండు శ్రీనివాస్ శర్మ చే భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేశం, వైకుంఠం, దుబ్బాక యాదగిరి, సింగం వెంకటేష్, అప్పాల శ్రీనివాస్, తదితరులున్నారు.

పోడు భూముల పట్టా కోసం పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

- రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి (సీతక్క)అనసూయ

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి అనసూయ (సీతక్క) తో కలిసి పోడు భూముల పై శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్రంలో అటవీ భూముల విస్తీర్ణం, ఆర్ఓఎఫ్ఆర్ చట్టం, జారీ చేసిన పోడు భూముల పట్టాలు, పెండింగ్ ఉన్న దరఖాస్తులు మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉన్నత అధికారులు వివరించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం 2005 డిసెంబర్ 13 నాటికి సాగు చేస్తున్న గిరిజనులు, లేదా మూడు తరాలపాటు సాగు చేసిన గిరిజనేతరులకు పోడు భూముల పట్టా పంపిణీ అర్హులని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2,30,735 మంది అర్హులను గుర్తించి వారికి 6,69,676 ఎకరాల అటవీ భూమి పట్టాలు పంపిణీ చేశామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు ఆమోదించిన ఆర్ఓఎఫ్ఆర్ దరఖాస్తుల పట్టాలు లబ్దిదారునికి చేరాయో లేదో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు పంపిణీ చేసిన పోడు పట్టాల వివరాలు, పెండింగ్ ఉన్న దరఖాస్తులు, ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో సాగు జరుగుతున్న అటవీ భూముల వివరాలతో కూడిన నివేదిక అటవీశాఖ, గిరిజన శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా రూపొందించి సమర్పించాలని మంత్రి ఆదేశించారు. పోడు భూముల పట్టా కోసం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, అర్హత ఉంటే వారికి పట్టా పంపిణీకి చర్యలు తీసుకోవాలని, సదరు దరఖాస్తును తిరస్కరించే పక్షంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ నివేదిక అందించాలని అన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం గతం నుంచి సాగు చేసుకుంటున్నా అటవీ భూములకు మాత్రమే పట్టాలు అందించాలని, కొత్తగా రాష్ట్రంలో ఇంచ్ అటవీ భూమి కూడా సాగు చేయడానికి వీలు లేదని, అటవీ భూముల సంరక్షణకు అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నూతన ఆక్రమణలు జరగడానికి వీలులేదని మంత్రి స్పష్టం చేశారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర గిరిజనులకు,ఆదివాసీలకు మాత్రమే పట్టాలు మంజూరు చేయాలని, వలస వచ్చి నూతనంగా అటవీ ప్రాంతంలో చెట్లు నరికివేత చేయాలని చూస్తే కఠినంగా వ్యవహరించాలని మంత్రి పేర్కొన్నారు. మంత్రి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ గిరిజనులకు అటవీ శాఖ వ్యతిరేకం అనే భావన తొలగించే విధంగా పని చేయాలని అన్నారు. కొత్తగా అడవుల నరికివేత జరగకుండా అటవీ శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అటవీ భూములు చెట్ల నరికివేత వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రి తెలిపారు. అటవీ భూముల్లో స్మగ్లింగ్ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు కావాలని మంత్రి ఆదేశించారు. పెండింగ్ పోడు భూముల పట్టా దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని సూచించారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్ట ప్రకారం అర్హులందరికీ పట్టాలు అందజేయాలని తెలిపారు. అటవీ భూముల అనుమతుల కారణంగా గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రోడ్లు సౌకర్యం, త్రాగు నీరు , ఆసుపత్రి వంటి మౌలిక వసతుల కల్పన పనులకు అటవీ అనుమతులు త్వరగా వచ్చేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ఫాలో అప్ చేయాలని మంత్రి ఆదేశించారు. పట్టాలు మంజూరు చేసిన పోడు భూములలో రైతులు పామ్ ఆయిల్, జీడి మామిడి తోటలు మొదలగు లాభదాయక పంటలు సాగు చేసేలా రైతులకు అవసరమైన సహకారాలు, సూచనలు అందించాలని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, సిద్దిపేట, గజ్వేల్ ఆర్డీఓలు సదానందం, బన్సీలాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నీచ రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారు

- సిద్దిపేట ఘటన చాలా సిగ్గుచేటు
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చెప్యాల రాజేశ్వరరావు

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



కాంగ్రెస్ పార్టీ గూండాలను పెట్టి నీచ రాజకీయాలకు తెరలేపిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుల చెప్యాల రాజేశ్వర్ రావు (రాజు రావు)అన్నారు. శనివారం సిద్దిపేటలో జరిగిన హరీశ్ రావు క్యాంప్ కార్యాలయం దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల తీర్పులు శిరసా వహించి ఎన్ని తెలిసిన ఒదిగి ఉన్న వారిపై నీచ రాజకీయాలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమవుతుందన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావులపై మాట్లాడే స్థాయి కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. 70 ఏళ్లుగా సాధ్యం కానీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తులపై ఇష్టానుసారంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. సిద్దిపేటలో ఎమ్మెల్యే ఫ్లెక్సీలను క్యాంపు కార్యాలయం పై దాడిని పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. చేతనైతే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి తప్ప, చేతగాని హామీలను ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదన్నారు.హరీశ్ రావు ఇంటిపైదాడిని పిరికిపందల చర్యగా భావిస్తున్నామన్నారు. గత పదేళ్ల హింసకు దూరంగా ఉన్న తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడు నెలలు హింసకు తెరలేపిందన్నారు. కాంగ్రెస్ నీచా రాజకీయాలను ప్రజలూ గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెపుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వర్కంటి కనకయ్య ముదిరాజ్, ఎలా వెంకటేష్, కాటుకళ్యాణ్, సాయి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళ డాక్టర్ పై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్

నవతెలంగాణ-రాయపోల్



స్త్రీలను గౌరవించే దేశమని గొప్పలు చెప్పుకునే భారతదేశంలో నిత్యం మహిళల పై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని కలకత్తలో మహిళ డాక్టర్ పై అత్యాచారానికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలకత్తలోని మహిళా డాక్టర్ పై సామూహిక అత్యాచార ఘటన మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు సిగ్గుపడవలసిన విషయమన్నారు. అత్యాచార ఘటన జరిగి 9 రోజులు గడిచిన ప్పటికీ నేరస్తులందరినీ గుర్తించి శిక్షించడంలో నిర్లక్ష్యాన్ని ఖండిస్తున్నామన్నారు. పాలకవర్గాలు ఘనంగా స్వతంత్ర్య వేడుకల్లో తమ గురించి డోలు వాయిద్యాలతో గొప్పలు చెప్పుకుంటారు. కానీ మహిళలపై దేశవ్యాప్తంగా నిరంతరం అత్యాచారాలు జరగడానికి గల మూల కారణాలను తొలగించడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదన్నారు. దేశంలో అనేక ఘటనలు జరు గుతున్నప్పటికీ సమాజం నుంచి తీవ్రమైన చర్చ జరుగుతు న్నప్పటికీ ప్రభుత్వాలు, పోలీసు వర్గాలు కోర్టులు నిమ్మకు నీరెత్తినట్టుగా ఉంటు న్నాయ న్నారు. గత పితృ స్వామిక సంస్కృతికి తోడు నేటి పెట్టుబడుదారి విశృంఖల సంస్కృతి, సాంప్రదాయాలు పురుషాధిపత్య సంస్కృతి మహిళలను ఒక ఆట బొమ్మగా, ఎంటర్ టైనర్‌గా చిత్రీకరిస్తున్నారు. ఎక్కడైనా అత్యాచారం జరిగితే రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనాలు పొందడానికి గోల చేయడమే కానీ వాటిని మూలం నుంచి నివారించడానికి ఎలాంటి ప్రయత్నాలు లేవన్నారు. రాజకీయ పార్టీలు మహిళలపై మరింత తీవ్రంగా అణచివేత కొనసాగడానికి, మహిళలను చిన్నచూపు చూడడానికి, అత్యాచారాలు కొనసాగడానికి నేటి ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. డాక్టర్ అత్యాచార నిందితులందరిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-మిరుదొడ్డి

పేద ప్రజలకు, పేద ప్రజల ఆరోగ్య సేవ నిమిత్తం సీఎం సహాయ నిధి ఎంతో దోహదపడుతుందని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు. అక్బరుపేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామానికి చెందిన కమ్మరి నర్సింహ చారి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన రూ.60వేల చెక్కును బక్కి వెంకటయ్య చెక్కును అందజేశారు. బక్కి వెంకటయ్యతో పాటు గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు అయితం శ్రీనివాస్ పలువురు ఉన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని నర్సన్నపేట గ్రామానికి చెందిన రాజమైన కళ్యాణికి రూ.60వేల సీఎం సహాయ నిధి చెక్కును మాజీ ఎంపీపీ పాండు గౌడ్, మాజీ జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం యాదవ్, మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ గోలి సరేందర్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింలు, భీమ్ రెడ్డి రాంరెడ్డి, ఊడెం రాంరెడ్డి, గణేష్, హరి, విజయ్, కర్ణాకర్, శ్రీనివాస్, తదితరులున్నారు.

నవతెలంగాణ- జగదేవ్‌పూర్

జగదేవ్‌పూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన మోతే ఇంద్ర, ముక్కెర బాలకృష్ణ, ఈరమైన శ్రీనులకు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు అయ్యాయి. కాగా దవాఖాన అధిక ఖర్చుల నిమిత్తం విషయమై గజ్వేల్ మాజీ ఏఎంసీ వైస్ చైర్మెన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు దృష్టికితీసుకుపోగా సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయించారు. అదేవిధంగా మోతే ఇంద్ర రూ.22,500, ముక్కెర బాలకృష్ణ రూ.21,000, ఈరమైన శ్రీను రూ.24వేలు మంజూరు అయ్యాయి . మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఉపేందర్ రెడ్డి శనివారం లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్లు జూపల్లి భాస్కర్, చిలుకూరి బాల్ రెడ్డి ట్రస్ట్ చైర్మెన్ చిలుకూరి మధుసూదన్ రెడ్డి, కాదుర్ల రాజు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి మధు, ఈరమైన దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న 80 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్‌లో అక్రమంగా రవాణా చేస్తున్న ప్రభుత్వ రేషన్ బియ్యన్ని శనివారం రాత్రి సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ హుస్నాబాద్ పోలీసులు పట్టుకున్నారు. పట్టణంలోని నాగారం నుంచి పోతారం వెళ్లే రోడ్డులో టాటా ఏసీ టీఎస్02 యూసీ3059 వాహనంలో అక్రమంగా తరలిస్తు న్నారనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్, పోలీసులు పట్టుకున్నారు. బియ్యం తరలిస్తున్న వ్యక్తి చిరుమామిడి మండలం చెందిన గంట అంకుష్ గా గుర్తించి అక్రమ బియ్యంపై విచారించారు. హుస్నాబాద్ పట్టణంలో అనిల్, రాజు ఇంటిలో అక్రమంగా బియ్యం దాచి పెట్టారని తెలిపాడు. దీంతో పోలీసులు వెళ్లి తనిఖీలు చేయగా 80 క్వింటాళ్ల బియ్యన్ని గుర్తించారు. బియ్యన్ని స్వాధీనం చేసుకు న్న పోలీసులు ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పీడీఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాం బ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం గా ఉంచడం జరుగుతుందన్నారు.

అన్న, చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ బంధం



నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భూంపల్లిలో పూలు, ఆకులతో విద్యార్థులు తయారుచేసిన పర్యావరణ హితమైన రాఖీలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇల్లు కట్టుకున్నారు. అనంతరం చెట్లకు రాఖీలను కట్టడంలో పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మనం చెట్లను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని విద్యార్థుల కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్ పర్సన్ గౌతమి గ్రామ ఆర్గనైజర్ మహిపాల్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజేశ్వరి, బాల కృష్ణ ,ఇందిర, విద్యా వాలంటీర్ సరిత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

అన్న చెల్లెల ఆత్మీయ అనుబంధానికి, రక్తసంబంధాలకు ప్రతీక రక్షా బంధన్ అని ఇందుప్రియాల్ అంగన్వాడీ టీచర్ మహమ్మద్ సుల్తాన అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ అంగన్వాడీ కేంద్రం-3 లో రాఖీ వేడుకలు నిర్వించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాఖీ పండుగ అనగానే అన్న చెల్లెల మధ్య ఆత్మీయ అనురాగాలు, రక్త సంబంధాలకు ప్రతీకగా నిర్వంచుకో ంటారన్నారు. అంగన్వాడీ కేంద్రంలో రాఖీ వేడుకలు నిర్వహిం ఓచడం ద్వారా బాల్య దశ నుంచే చిన్నారులు విద్యార్థుల మధ్య కల్మషంలేని సోదరభావం నెలకొల్పబ డుతుందన్నారు. జీవితాలను అంధకారం చేసుకోకూడదని బాల్య దశ నుంచే విద్యార్థులకు వినయం, క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన చేయడం జరుగుతుదన్నారు. విద్యార్థుల నడవడిక పై తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహిం చాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో బాలబాలికల మధ్య వ్యత్యాసం చూపించరాదన్నారు. విద్యార్థులు ఒకరికొరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలియజ ేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రం ఆయా పెంటమ్మ, గర్భిణి బాలింత మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

కుకునూరు పల్లి మండలం తిప్పారం ప్రాథమిక పాఠశాలలో శనివారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీ కట్టి సోదర భావాన్ని చాటారు. నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనందరం దేశానికి రక్ష అంటూ రాఖీలు కట్టారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే లయన్స్ క్లబ్ సహకారంతో విద్యార్థులకు రాగి జావా తాగడం కోసం గ్లాసులను ఉపాధ్యాయులు అందజేశారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రవి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, మాధురి, ఏపీసీ చైర్మెన్ రేణుక విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని నంగునూరు, నర్మెట అంక్షాపూర్, గట్ల మల్యాల, బద్దిపడగ, రాజగోపాల్ పేట, మగ్దుంపూర్, పాలమాకుల పాఠశాలల్లో శనివారం రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మండల శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. తపస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు జైపాల్ యాదవ్ మాట్లాడుతూ నీకు నేను రక్ష, నాకు నువ్వు రక్ష, మనిద్దరం దేశానికి రక్ష అనే నినాదంతో దేశం విశిష్టతను కాపాడాలని, మన సంస్కృతిని రక్షించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముంత్రాతి రాములు, గడీల శ్రీకాంత్, తపస్ రాష్ట్ర బాధ్యులు బీరకాయల తిరుపతి, సిద్దిపేట జిల్లా బాధ్యులు కత్తుల రాం రెడ్డి , మురళి , సతీశ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవ్‌పూర్

జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో గల ద మాస్టర్ మైండ్ పాఠశాలలో పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్ష బంధన్ కార్యక్రమంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయివేట్ పాఠశాలల రాష్ట్ర నాయకులు, పాఠశాల డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు రక్ష బంధన్ ప్రత్యేక తెలిసి ఉండాలని అన్నారు. విద్యార్థులకు పండుగ ప్రత్యేకతను వివరించమని అన్నారు. రక్ష బందంన్ అంటేనే అక్క చెల్లెళ్లకు రక్షణగా అన్నదమ్ములు ఉంటారని ఒకరికి ఒకరు రక్షణగా ఉండాలని తెలిపే పండుగనే రక్ష బంధన్ అన్నారు. అన్ని పండుగల ప్రత్యేకతలు విద్యార్థులకు తెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, నర్సింహులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

రాఖీ పండుగ సందర్భంగా చేర్యాల పట్టణ కేంద్రంలోని పంచతంత్ర పాఠశాలలో శనివారం రాఖీ పండుగ(రక్షా బంధన్)వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామల రాఖీ పండుగ గూర్చి విద్యార్థులకు వివరించారు. సోదర భావంతో మెలగాలని అన్నాచెల్లెల పవిత్రమైన బంధాన్ని గుర్తు చేశారు. విద్యార్థులు ఒకరికొకరు రాఖీ కట్టుకొని నేను నిన్ను కాపాడతానని ఎల్లవేళలా ఒక అన్నగా నీకు తోడు ఉంటానని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ రోజులలో ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలపై అవగాహన ఎంతో అవసరమని అన్నారు . మానవ మృగాలుగా మారు తున్నటువంటి వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు స్నేహ, కీర్తన, అంబిక, అనూష, పావని, మౌనిక, అరిసియ, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

- ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ జాబితా సవరణపై జిల్లా ఎన్నికల అధికారులకు దిశానిర్దేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలక్షన్ సీఈవో మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్-2025)లో భాగంగా బూత్ స్థాయి అధికారుల (బీఎల్వో) ద్వారా ఈనెల 20వ తేదీ నుంచి ఇంటింటా ఓటర్ జాబితాల పరిశీలన చేపట్టాలన్నారు. ఏటా జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబరు 1, తేదీల్లో కొత్త ఓటర్ల నమోదు చేపడుతున్నట్లు వివరించారు. యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులకు శిక్షణను అందించి ఇంటింటి సర్వే చేపట్టాలని సూచించారు. మార్గదర్శకాలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, చిరునామాల మార్పు, చేర్పుల్లో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. జాబితా నుంచి మృతుల వివరాల తొలగింపునకు మరణ ధ్రువీకరణ పత్రం లేదా పంచనామా రికార్డులు తప్పనిసరిగా చూపాలని చెప్పారు. ఈ వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో తప్పని సరిగా సమావేశం ఏర్పాటుచ ేయాలని వివరిం చారు. ఓటరు జాబితాలో సాంకేతికంగా ఎలాంటి తప్పులు లేకుండా, ఓటరు సవరణ, మార్పులు చేర్పులు వంటివి చేపట్టి ఈ నెలాఖరులోగా సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామం, మండలం వారిగా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించి ఓటరు లిస్టులో పేర్ల నమోదు, వాటిలో మార్పులు, చేర్పులను చేయాల్సి ఉంటే పక్కాగా నిర్వహించాలని వివరించారు. అధికారులు పర్యవేక్షించిచే సమయంలో ఆయా చోట్ల చనిపోయిన ఓటర్లను గుర్తించి వారి వివరాలను ఓటరు జాబితా నుంచి తొలగించాలని, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లను తొలగించే ముందు వారి కుటుంబ సభ్యులకు నోటీసులు ఇచ్చి వారం రోజుల గడువు తర్వాత పేర్లను తొలగించాలని, జాబితాలో ఫొటో తప్పుగా నమోదు అయిన వాటిపై చర్యలుతీసుకోవాలని అన్నారు. స్పెషల్ సమ్మరి రివిజన్ పై వచ్చే ఆదేశాలను పాటించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరీమ అగ్రవాల్ , సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డీఓలు సదానందం, బన్సీలాల్, రామ్మూర్తి, కలెక్టరేట్ ఏవో రహమాన్, తదితరులు పాల్గొన్నారు.